19. 3. 2026

# వెలుతురు

VELTHURU TELUGU DAILY

గురువారం | రంగారెడ్డి , నల్లగొండ


సంపుటి :07 సంచిక : 282 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper




# గవర్నర్ ప్రసంగం దార్శనికతకు అద్దం



- సూచనలు ఇచ్చే ప్రయత్నం చేయని విపక్షం
- గవర్నర్‌ను ఆహ్వానించేందుకు కూడా రాని కెసిఆర్
- ఇంకా అహంకార ధోరణి వీడని కొందరు నేతలు
- కెసిఆర్ సభకు వచ్చి సూచనలు సలహాలు ఇవ్వాలి
- జీతాలు తీసుకుంటూ సభకు రాకుంటే ఎలా
- గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి సిఎం సమాధానం

*గవర్నర్ ప్రసంగం ద్వారా రాష్ట్ర భవిష్యత్తు ప్రణాళికలు వివరించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఎలా ముందుకు పోవాలో..పోతున్నదో ఇందులో వివరించామని అన్నారు. తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించిందన్నారు. గవర్నర్‌తో చర్చించిన తర్వాతే ప్రసంగాన్ని తయారు చేశామన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో సీఎం మాట్లాడారు.*

**హైదరాబాద్,మార్చి18 వెలుతురు:** 'రాజులు పోయినా.. రాజ్యాలు పోయినా.. రాచరికపు పోకడలు పోలేదు. కొందరు ఇంకా తమను తాము రాజులుగా భావిస్తున్నారు. నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు అదే అహంకార ధోరణి.. లేనప్పుడూ అదే ధోరణి అని ప్రతిపక్షంపై సీఎం మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే నాయకులని పేర్కొన్నారు.కొత్త గవర్నర్‌ను కలిసేందుకు ప్రతిపక్ష నేత వస్తారనుకున్నాం. ప్రధాన ప్రతిపక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతుందనుకున్నాం. గవర్నర్ ప్రసంగంపై సూచనలు, సలహాలు వస్తాయనుకున్నాం. ప్రధాన ప్రతిపక్షం నుంచి కనీస స్పందన రాలేదు. కేసీఆర్ సభకు రావాలని కోరుకుంటున్నాం. ఆయన సభలో పాల్గొని సూచనలు, సలహాలు ఇవ్వాలని అన్నారు. ఇదే సందర్భంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. రాష్ట్రానికి కొత్త గవర్నర్ వచ్చిన కనీసం శుభాకాంక్షలు తెలిపేందుకైన ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న కేసీఆర్ సభ రాడా.. సభకు రావాల్సిన బాధ్యత లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం 2లో..

## ప్రజలందరికి శ్రీ పరాభవ నామ సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు

### టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 18:** తెలుగు ప్రజల ఆత్మీయ పండుగ అయిన ఉగాది సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ పరాభవ నామ సంవత్సరాది ప్రతి ఇంటా ఆనందం, ఆయురారోగ్యం, ఐశ్వర్యాలు నింపాలని ఆకాంక్షించారు. ఉగాది కొత్త 2లో..

## రాష్ట్ర ప్రజలకు మంత్రి జూపల్లి ఉగాది శుభాకాంక్షలు



**హైదరాబాద్ వెలుతురు మార్చి 18:** రాష్ట్ర ప్రజలకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు 'శ్రీ పరాభవ' నామ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది తెలుగువారి వారసత్వపు పండుగ అని అభివర్ణించారు. పండుగలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు, కళలు... జాతిని సజీవంగా నిలుపుతాయని తెలిపారు. 2లో..

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ

- ఏప్రిల్, మే నెలల్లో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు
- వచ్చే మూడేళ్ల లో పట్టణ ప్రాంతాల్లోని ప్రతి వార్డులో ఇందిరమ్మ ఇళ్లు
- త్వరలో డిజిటల్ మీడియా పాలసీ
- శాసన మండలి లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్ వెలుతురు మార్చి 18:** పేదవాడి ఆత్మ గౌరవానికి చిహ్నంగా నిలిచే ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం ఒకసారి చేసే కార్యక్రమం కాదని, ప్రతి సంవత్సరం కొనసాగించే శాశ్వత ప్రక్రియగా ప్రభుత్వం అమలు చేస్తోందని రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబధాల శాఖా మంత్రి తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా 2లో..

## రాష్ట్ర ప్రజలకు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

### - మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 18:** రాష్ట్ర ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది పర్వదినాన్ని ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని సూచించారు. ఈ తెలుగు సంవత్సరాది ప్రతి ఒక్కరి ఆశలు, ఆశయాలు నెరవేర్చి.. ఏడాది పొడవునా సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. శ్రీ పరాభవ నామసంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు అన్ని శుభాలు కలగాలని, సకల విజయాలు సిద్ధించాలనీ, రాష్ట్ర వ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు పండాలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలకు ఈ పరాభవ నామ సంవత్సరంలో ఎలాంటి అవరోధాలు లేకుండా ఉండాలని ఆ దేవుడిని వేడుకున్నారు. ఈ ఉగాది నుండి షడ్రుచుల మాదిరి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రజలందరికి శ్రీ పరాభవ నామ సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు

ఆరంభాలకు ప్రతీక అని పేర్కొన్న ఆయన, ప్రతి కుటుంబం సుఖశాంతులతో, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని కోరుకున్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని, ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. సీఎం శ్రీ రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రుల సమిష్టి నాయకత్వంలో ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్తోందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు ప్రతి వర్గానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రైతులు, మహిళలు, యువతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ వారి జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఉగాది పండుగ మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబమని, సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప సందర్భమని అన్నారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరూ కొత్త లక్ష్యాలతో ముందుకు సాగి విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, ప్రజల సహకారంతో తెలంగాణను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని కోరుకున్నారు. ప్రతి ఇంటా సంతోషాలు నిండాలని ఆకాంక్షిస్తూ మరోసారి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర ప్రజలకు మంత్రి జూపల్లి ఉగాది శుభాకాంక్షలు

వ్యవసాయ సంవత్సరంగా పరిగణించే ఈ ఉగాది రైతులకు, ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలను చేకూర్చాలి అని మంత్రి ఆకాంక్షించారు. సమృద్ధిగా పంటలు పండి, ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని అభిలాషించారు. ప్రకృతితో మమేకమై, వ్యవసాయ ఉత్పత్తి సంబంధాల్లో పరస్పర సహకారం ప్రేమాభిమానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు, ఉగాది గొప్ప పండగ అన్నారు. ప్రజల శ్రామిక సాంస్కృతిక జీవనంలో.. ఆది పండుగగా ఉగాదికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. రైతన్నల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధితో అనుబంధ రంగాలు, వృత్తులు బలపడి రాష్ట్రంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైందని తెలిపారు. జీవితం కష్టసుఖాల సమ్మేళనం, ఉగాది పచ్చడిలోని షడ్రుచుల మాదిరిగానే జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను సమానంగా స్వీకరిస్తూ ముందుకు సాగాలన్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సరంలో తెలంగాణతో పాటు, దేశం మరింత అభివృద్ధి సాధించాలి అని ఆకాంక్షించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. "తెలంగాణ రైజింగ్ 2047" దిశగా అడుగులు వేస్తున్నామని, 2034 నాటికి $1 ట్రిలియన్ లక్ష్యంతో 2047 నాటికి $3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను రూపొందించాలనే అంకుఠిత దీక్షతో ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. పెట్టుబడుల నగరంగా ఫ్యూచర్ సిటీ రూపకల్పన జరుగుతుందని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ

ప్రభుత్వం మాయ మాటలు చెప్పదని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని ఆచరణలో చూపిస్తుందన్నారు. రాబోయే మూడు సంవత్సరాలలో పట్టణ ప్రాంతాలల్లోని ప్రతీ వార్డులో ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని ప్రకటించారు. శాసన మండలిలో బుధవారం నాడు హౌసింగ్ పై పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. "ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో రెండో విడత ఇళ్ల మంజూరు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభిస్తున్నాం. ఇప్పటికే మొదటి విడతలో ఇళ్ల మంజూరు జరగగా, మిగిలిన మూడు విడతలను కూడా దశలవారీగా పూర్తిచేస్తాం. రాష్ట్రంలోని మారుమూల గిరిజన తండాలు, గూడాల్లో గతంలో ప్రారంభమై వివిధ స్థాయిలో ఆగిపోయిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తుంది. వివిధ నిర్మాణ దశల్లో ఉన్న ఇళ్లకు ఫ్లెక్సిబిలిటీ ఇచ్చి, లబ్ధిదారులకు అనుకూలంగా మార్పులు చేపడతాం. లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి వివక్ష ఉండదు. కులం, మతం, పార్టీతో సంబంధం లేకుండా అత్యంత పేదలకే ప్రాధాన్యం ఇస్తాన్నాం. ఎక్కడైనా లోపాలు ఉన్నట్లు సమాచారం అందితే కఠిన చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా మార్చి నాటికి సుమారు లక్ష ఇళ్లు పూర్తి కానున్నాయి. జూన్-జులై నాటికి మొదటి విడతలో మంజూరైన మూడు లక్షల ఇళ్లలో మెజారిటీ పూర్తి అవుతాయి. పట్టణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించామని, పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా ప్రస్తుతం వాళ్ళు నివసిస్తున్న ప్రాంతానికి వీలైంత దగ్గరలో ఇండ్ల నిర్మాణాలు చేపట్టడానికి కార్యాచరణ రుపొందిస్తున్నాం. గతంలో దూర ప్రాంతాల్లో నిర్మించిన 2బీఎఖ ఇళ్లను లబ్ధిదారులు ఉపయోగించలేకపోయిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నాం. అదేవిధంగా, 2బీఎఖ పథకంలో పెండింగ్ బిల్లులలో 99% ఇప్పటికే చెల్లించామని, మిగిలినవాటిని కూడా త్వరలో క్లియర్ చేస్తాం. వివిధ దశల్లో ఆగిపోయిన 2బీఎఖ ఇళ్లను పూర్తి చేసి అర్హులైన పేదలకు అందజేయడానికి ప్రభుత్వం 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం."

### త్వరలో డిజిటల్ మీడియా పాలసీ

వచ్చే రెండు, మూడు నెలల్లో డిజిటల్ మీడియా పాలసీని తీసుకు రాబోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. జర్నలిస్టుల సమస్యలపై శాసన మండలిలో మంగళవారం నాడు పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి గారు సమాధానం ఇచ్చారు. జర్నలిస్టు మిత్రులకు భద్రత కల్పించే విషయములో ఈ ప్రభుత్వం ఎలాంటి రాజీ పడబోదని స్పష్టం చేశారు. అక్రిడేషన్ కార్డుల జారీ విషయములో కొంత మంది లేనిపోని అపోహలను సృష్టిస్తున్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడేషన్ కార్డులు జారీచేస్తాం. ఎలాంటి బేషజాలాలకు పోకుండా మొదట విడుదల చేసిన జీ.ఓ. పై అన్ని జర్నలిస్టుల సంఘాల అభిప్రాయాలను, సూచనలను తీసుకొని జీ.ఓ.లో మార్పులు చేర్పులు చేసాము. డెస్క్ జర్నలిస్టులు మరో జర్నలిస్టులనే తేడ మా ప్రభుత్వానికి లేదన్నారు. ఇండ్ల స్థలాల విషయములో కూడా సానుకూల నిర్ణయం తీసుకుంటామని ఇప్పటికి ఈ విషయములో గౌరవ ముఖ్య మంత్రి గారు స్పష్టత ఇచ్చారని, న్యాయస్థానం పరిధిలో ఇబ్బందులు లేకుండా ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు.

## మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సిట్ వేశాం

- నిబంధనల మేరకే స్టేషన్ బెయిల్
- 2029లోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు
- ఢిల్లీలో సిఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ,మార్చి18 వెలుతురు:**

మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. దీనిలో తమ ప్రమేయం ఏమీ లేదని ఆయన చెప్పారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో మాట్లాడారు. మొయినాబాద్ డ్రగ్స్ కేసులో నిబంధనల ప్రకారమే స్టేషన్ బెయిల్ ఇచ్చారు. దీనిలో మా ప్రమేయం ఏమీ లేదు. ఈ వ్యవహారంపై దర్యాప్తునకు సిట్ వేశాం అని చెప్పారు. 2029లోనే తెలంగాణలో ఎన్నికలు జరుగుతాయని సీఎం అన్నారు. 2028లో ఎన్నికలు రావని చెప్పారు. మహిళా రిజర్వేషన్లు ముందుగా అమల్లోకి వస్తే మంచిదేనని అభిప్రాయపడ్డారు. అంతకుముందు పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీలను రేవంత్‌రెడ్డి కలిశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి వెళ్లి వారితో సమావేశమయ్యారు. ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డిని రాహుల్, ప్రియాంకలకు రేవంత్ పరిచయం చేశారు. పార్లమెంట్‌లో వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా సీఎం రేవంత్ రెడ్డి, ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా వారిరువురు ఒకరినొకరు పలకరించుకున్నారు.

## గవర్నర్ ప్రసంగంలో అబద్దాలు చెప్పిస్తారా

- మండిపడ్డ బిజెపి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి18 వెలుతురు:**

రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ ప్రసంగంలో అబద్దాలు చెప్పించిందని భాజపా శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. గవర్నర్ ప్రసంగం హామీల ఎగవేత డిక్లరేషన్‌గా ఉందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సొంత డబ్బా కొట్టుకుంది తప్పితే.. అభివృద్ధికి సంబంధించిన దిశా దశ లేదని ఎద్దేవా చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడారు.'అప్పుల కుప్పలా రాష్ట్రం ఉంటే మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుతుందని భ్రమలు కల్పిస్తున్నారు. ఇది ఎట్లా సాధ్యమో చెప్పాలి. రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లు 5 శాతం పడిపోయాయి. ఆర్థిక క్రమశిక్షణ లేని.. అప్పుల జాతర రాష్ట్రంలో నడుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి పాలన రైతుల పట్ల యమపాశంగా మారింది. ఉత్తర తెలంగాణలో జరిగిన పంట నష్టానికి పరిహారం ఇంత వరకూ ఇవ్వలేదు. రైతు భరోసా కోసం రైతులు ఎదురు చూస్తున్నారు' అని అన్నారు.

# గవర్నర్ ప్రసంగం దార్శనికతకు అద్దం

చేస్తున్నారని.. బీఆర్ఎస్‌ను ఓడించి ప్రజలే తప్పు చేసినట్లుగా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అధికారం పోయినా ఇంకా అదే అహంకారంతో ఉన్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ ఇప్పటికైనా సభకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఆయనకు ఉన్న అనుభవంతో ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేస్తే స్వీకరిస్తామని తెలిపారు. 4 కోట్ల ప్రజలను నిరాశ పర్చేలా ప్రతిపక్షాల తీరు ఉందని తమ ప్రభుత్వం భవిష్యత్ ప్రణాళికలతో ముందుకెళ్తుందని స్పష్టం చేశారు. గవర్నర్ ప్రసంగం చారిత్రాత్మకం. గవర్నర్ ప్రసంగం తెలంగాణ అభివృద్ధికి విశిష్ట ప్రణాళిక. ప్రతిపక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి హుందాగా ధన్యవాదాలు తెలుపుతుందని ఆశించాం. అభివృద్ధిలో కలిసి వస్తారని ఆశించాం.. కానీ అహంకారం ప్రదర్శించారు. 4 కోట్ల మంది ప్రజలను నిరాశ పర్చేలా ప్రతిపక్షాల తీరు ఉందన్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో సభను పక్క దారి పట్టించారు. ప్రతిపక్షంలో కూర్చొబెట్టిన వాళ్ల తీరు మారలేదు. సభ సంప్రదాయాలను విపక్ష నేత గౌరవించకపోవడం రాష్ట్రానికి మాయని మచ్చ. ప్రతిపక్ష నాయకుడు ఇప్పటిదాకా కోటీ 6 లక్షలకు పైగా జీతభత్యాలు పొందారు. కేసీఆర్ ఇప్పటికైనా సభకు రావాలని అన్నారు. ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో ఏర్పాటయ్యేందుకు మాజీ ప్రధాని పీవీ విధానాలే కారణం. పీవీ నరసింహారావు, నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి తొలిసారి హైటెక్ సిటీకి పునాది రాయి వేశారు. అనంతరం చంద్రబాబు, వాజ్‌పేయీ హైటెక్ సిటీని పూర్తి చేశారు. ప్రస్తుతం ఏఐ ద్వారా లక్షలాది ఉద్యోగాలు పోయి నిరుద్యోగ సమస్య తలెత్తే పరిస్థితి. ఈ పరిస్థితుల్లో మనం భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకోవాల్సి ఉంది. సవాళ్లను ఎదుర్కోవడంపై విజన్ డాక్యుమెంట్‌ను సభలో ప్రవేశపెట్టాం' అని సీఎం అన్నారు. గవర్నర్ ప్రసంగం కేవలం ప్రభుత్వ కార్యక్రమాల జాబితా కాకుండా, భవిష్యత్తు తెలంగాణకు ఒక విజన్ డాక్యుమెంట్‌గా నిలిచిందని పేర్కొన్నారు.

గవర్నర్ ప్రసంగం తెలంగాణ ప్రజల ఆశయాలను ప్రతిబింబించిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల ప్రభుత్వ సంకల్పాన్ని చూపించిందని చెప్పుకొచ్చారు. భవిష్యత్ ఆర్థిక ప్రణాళికలకు బలమైన పునాది వేసిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, రాష్ట్ర అభివృద్ధి పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న సంకల్పాన్ని, గొప్ప విజన్‌ను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ చేసిన ప్రసంగం చరిత్రాత్మకమని ఉద్ఘాటించారు. గవర్నర్ చేసిన ప్రసంగం కేవలం అక్షరాల రూపంలో ఉన్న ఆలోచనలు కాదని.. తెలంగాణ అభివృద్ధికి మార్గదర్శి అని వ్యాఖ్యానించారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ రాష్ట్రం ఎదగడానికి అవసరమైన విశిష్ఠ ప్రణాళిక అని తెలిపారు. అలాంటి గొప్ప సంకల్పాన్ని, పవిత్ర శాసన సభ వేదిక నుంచి రాష్ట్ర ప్రజల ముందు ఉంచిన గవర్నర్ శుక్లాకి ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకున్న సందర్భంగా ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ వస్తారని అనుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కొత్త గవర్నర్‌కు కేసీఆర్ శుభాకాంక్షలు చెబుతారని భావించామని.. కానీ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సభకు రాలేదని ప్రశ్నించారు. ప్రజలు బుద్ధిచెప్పి ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా ఇప్పుడూ అదే తీరుగా బీఆర్ఎస్ నేతలు ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. డిసెంబర్ 1, 2023 నుంచి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రూ. 1.6కోట్లకు పైగా జీతభత్యాలు పొందారని ప్రస్తావించారు. అసెంబ్లీలో కేసీఆర్ తన విధులకు హాజరు కాకుండా జీతభత్యాలు తీసుకోవడంపై ఒక నిర్ణయం తీసుకోవాలని అన్నారు.ఇప్పటికైనా కేసీఆర్ సభకు రావాలని, వస్తారని ఆశిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. గత చరిత్రను అనుభవాలుగా మార్చుకుంటూ భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకోవాలని గవర్నర్ ప్రసంగంలో వివరించారని అన్నారు. సంక్షోభ సమయంలో దేశ ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ బాధ్యతలు చేపట్టారని గుర్తుచేశారు. నెహ్రూ తీసుకున్న ప్రణాళికలతోనే ఇవాళ దేశం ఈ పరిస్థితుల్లో ఉందని తెలిపారు. మొదటి తరంలో నెహ్రూ- ఇందిరాగాంధీ గొప్ప విధానాలు తీసుకువచ్చారని ఉద్ఘాటించారు. సరళీకృత విధానాలతో దేశ ఆర్థిక గతిని మార్చిన ఘనత పీవీ నరసింహారావుదని తెలిపారు. 1990 నుంచి 2020 వరకు 30 ఏళ్లు పీవీ నరసింహారావు నుంచి మన్మోహన్ సింగ్ వరకు అనేక సంస్కరణలు తీసుకొచ్చారని ప్రస్తావించారు. భవిష్యత్తులో ఏఐ సునామీ రాబోతుందని చెప్పుకొచ్చారు. దీనిని ఎదుర్కొనేందుకు ఎలాంటి ప్రణాళికలు రూపొందించిన ఒక పాలసీ డాక్యుమెంట్‌ను గవర్నర్ తన ప్రసంగంలో వివరించారని అన్నారు. ప్రతిపక్ష నాయకులు తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను కనీసం చదివారా..? చూశారా..? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని మనం భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించకపోతే తర్వాత తరాలు మనల్ని క్షమించవని హితవు పలికారు. ఇది నవశకానికి నాంది పలుకాల్సిన సమయమని నొక్కిచెప్పారు. అధికారం కోల్పోయామనే దు:ఖమే తప్ప ప్రభుత్వానికి సహకరించాలనే ఆలోచన ప్రధాన ప్రతిపక్షానికి లేదుని ఆగ్రహించారు. అందుకే ఎవరు అడ్డుపడ్డా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు. అన్ని రంగాల మేధావులతో సమన్వయం చేసుకుని తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించుకున్నామని వివరించారు. తెలంగాణను క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# రూ.2400 మద్దతు ధర.. రూ.500 బోనస్

- మక్కలు మార్కెట్లోకి వచ్చిన కొనుగోళ్లు ఏవీ
- ప్రభుత్వ తీరుతో రైతులకు తీవ్రనష్టం
- గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నేతల ఆందోళన
- వెంటనే మక్కలు కొనుగోలు చేయాలని డిమాండ్

**హైదరాబాద్,మార్చి18 వెలుతురు:**

రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిలదీస్తూ, రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్‌పార్క్ నుంచి అసెంబ్లీ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్ రావు, ఎమ్మెల్సీ శ్రవణ్, ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగారు. మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని నినాదాలు చేశారు. మార్కెట్లకు పోటెత్తిన మక్కలను కొనుగోలు చేయకపోవడంతో రైతన్నకు తిప్పలు అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ బీఆర్ఎస్ నేతలు నినాదాలు చేశారు. మొక్కజొన్నలతో గన్‌పార్క్‌లో నినాదాలు చేసిన గులాబీ పార్టీ నేతలు.. అక్కడి నుంచి కాలినడకన అసెంబ్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గన్‌పార్క్ వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన అనంతరం మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. వరి వేయొద్దని, పంట మార్పిడి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పదేపదే చెబితే.. ఆ మాటలు నమ్మి రాష్ట్రంలో రైతులు సుమారు 8 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారని తెలిపారు. తీరా పంట చేతికి వచ్చాక ఆ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచుతోందని అన్నారు. మొక్కజొన్న మార్కెట్లకు రావడం మొదలై ఇప్పటికే 15 రోజులు అవుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం దారుణమని మండిపడ్డారు. దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మొక్కజొన్నకు మద్దతు ధర రూ. 2400 ఉంటే.. కొనుగోలు కేంద్రాలు లేక రైతులు బయట మార్కెట్లో దళారులకు రూ. 1600 నుంచి 1700లకే అమ్ముకుంటూ తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.



పదిహేను రోజులుగా కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడం చూస్తుంటే ప్రభుత్వ ఆంతర్యం ఏమిటో అర్థమవుతోందని అన్నారు. పంట అంతా దళారుల పాలైన తర్వాత, ఆ దళారుల దగ్గర ఎక్కువ ధరకు కొని వాళ్లకు మేలు చేయాలని ప్రభుత్వం చూస్తోందా అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తుందా? దళారులకు మేలు చేస్తుందా? అనేది స్పష్టం చేయాలన్నారు. ఒకవైపు మద్దతు ధర లేక నష్టపోతుంటే, మరోవైపు అకాల వర్షాలకు మార్కెట్ యార్డుల్లో, కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్న తడిచిపోయి రైతులు కన్నీరు పెడుతున్నారని తెలిపారు. గత రెండు రోజులుగా కురిసిన వడగండ్ల వానలకు మొక్కజొన్న, మామిడి సహా ఇతర పంటలకు పెద్ద ఎత్తున నష్టం జరిగిందని పేర్కొన్నారు. బడ్జెట్‌లో పంటల బీమా గురించి గొప్పగా ఊదరగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదని చెప్పారు. ఈ ప్రభుత్వం అటు పంటల బీమా అమలు చేయదు, ఇటు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వదని మండిపడ్డారు. గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర రైతాంగానికి ఇన్ పుట్ సబ్సిడీ అందడం లేదని తెలిపారు. ప్రభుత్వం కేవలం మాటల్లో చెబుతున్నదే తప్ప, ఇప్పటివరకు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు సబ్సిడీ నిధులను విడుదల చేయడం లేదని అన్నారు. అకాల వర్షాలు, వడగండ్ల వానల వల్ల జరిగిన నష్టంపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వెంటనే నివేదికలు తెప్పించుకోవాలని సూచించారు. తక్షణమే ఎన్యూమరేషన్ చేసి నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, మద్దతు ధరకు మొక్కజొన్న కొనుగోలు చేయాలన్నారు. మద్దతు ధర లేకపోవడంతో పాటు వర్షాల కారణంగా అన్నదాతలు నష్టపోతున్నారని తెలిపారు. 25 శాతం పంట.. దళారుల చేతికి వెళ్లిందని అన్నారు. పంటల బీమా అమలు చేయడం లేదని విమర్శించారు. వడగండ్ల వానతో రైతులు నష్టపోయారన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం లేదని... వెంటనే ఇవ్వాలన్నారు. రూ. 2400 మద్దతు ధర.. రూ. 500 బోనస్ వెంటనే ప్రభుత్వం చెల్లించాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు.మొక్కజొన్న రైతులను కాంగ్రెస్ సర్కార్ ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీకి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో మార్షల్స్ దురుసుగా ప్రవర్తించారు. అసెంబ్లీ ఎంట్రన్స్ వద్ద ఎమ్మెల్యేల నుంచి మక్కలు, కందులు లాక్కున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్ హరీశ్‌రావు చేతికి గాయమైంది. గాయం కావడంతో హరీశ్‌రావు చేతి నుంచి రక్తం కూడా వచ్చింది. మరోవైపు అసెంబ్లీ ఎంట్రన్స్ వద్ద పాడి కౌశిక్ రెడ్డి చేతిలో నుంచి చీఫ్ మార్షల్ కరుణాకర్ మక్కలు లాక్కొని కిందపడబోశారు. మార్షల్స్ తీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎంట్రన్స్ వద్ద కూర్చొని నిరసన తెలిపారు. మార్షల్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో వాదోపవాదాలు

- మూసీని అడ్డుకుంటున్న విపక్ష బిఆర్ఎస్
- రాజకీయాలు చేస్తోందంటూ మండిపడ్డ భట్టి
- డిపిఆర్ సిద్ధం చేశామన్న మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,మార్చి18 వెలుతురు:**

తెలంగాణ అసెంబ్లీ వేదికగా మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై అధికార కాంగ్రెస్ మరియు ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం కొనసాగింది. మూసీ ప్రాజెక్టుపై తెలంగాణ శాసనసభలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాదోపవాదాలు జరిగాయి. మూడోరోజు సమావేశాలు ప్రారంభం కాగానే స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలు చేపట్టారు. మూసీ ప్రాజెక్టుపై ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్ తదితరులు మాట్లాడారు. మూసీ ప్రక్షాళనను బీఆర్ఎస్ అడ్డుకుంటోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ తన స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. నదీ పరివాహక ప్రాంతంలోని పేదల జీవితాలను మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే, ప్రతిపక్షం మాత్రం రాజకీయ లబ్ధి కోసం అడ్డుపడుతోందని ఆయన ఆరోపించారు. మూసీ నిర్వాసితుల పునరావాసంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బాధితులకు అదే ప్రాంతంలో అత్యాధునిక అపార్ట్‌మెంట్లు నిర్మించి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి ఇప్పటికే హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. నిరుపేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, కానీ నిర్వాసితులు మురికి కూపంలోనే మగ్గిపోవాలని బీఆర్ఎస్ కోరుకుంటోందని ఆయన మండిపడ్డారు. ఈ ప్రాజెక్టు కేవలం నదిని శుభ్రం చేయడం మాత్రమే కాకుండా, హైదరాబాద్ నగర రూపురేఖలను మార్చేలా అభివృద్ధి చేస్తామని డిప్యూటీ సీఎం ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధికి ఆటంకం కలిగిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను మానుకోవాలని ఆయన ప్రతిపక్షానికి సూచించారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ మొదటి దశ డీపీఆర్ తయారైందని చెప్పారు. అంచనా వ్యయం రూ. 6,500 కోట్ల నుంచి రూ. 7000 కోట్లుగా చెప్పారు. ఈ ప్రాజెక్టుతో 1,435 నిర్మాణాలు ప్రభావితమయ్యే అవకాశముందన్నారు. తుది ఎన్యుమరేషన్ కొనసాగుతోందని చెప్పారు. బఫర్ జోన్‌లో ఉన్నవారికి టీడీఆర్ ఇస్తామని.. 2013 చట్టం ప్రకారం అవసరమైన భూసేకరణ, సహాయ, పునరావాస కార్యక్రమాలు చేపడతామని మంత్రి వివరించారు. అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్‌బాబు సమాధానం సంతృప్తిగా లేదన్నారు. 'డీపీఆర్ తయారీకి 18 నెలలు పడుతుందని జనవరిలో చెప్పారు. పాకిస్థాన్‌లో నిషేధించిన కంపెనీకి అవకాశం ఇచ్చారు. డీపీఆర్‌ను సభ ముందు పెట్టాలి. రుణానికి ఏడీబీ సూత్రప్రాయంగా అంగీకరించినట్లు గతంలో సభలో మంత్రి తెలిపారు. కానీ.. డీపీఆర్ ఇవ్వలేదని.. రుణం మంజూరు చేయలేదని ఏడీబీ స్పష్టం చేసింది. సభను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారా రూ. 16వేల కోట్లతో అయ్యే ప్రాజెక్టుకు సీఎం రేవంత్ రూ.లక్షన్నర కోట్లు అని చెప్పారు. మొదటి దశ రూ. 7వేల కోట్లు అంటున్నారు.. ఇంకా ఎన్ని దశలు ఉంటాయి? ఎన్ని నివాసాలు కూలుస్తారు? మంత్రి 1,435 నిర్మాణాలు అన్నారు.. గెజిట్‌లో 10వేల నిర్మాణాలు అని పేర్కొన్నారు. వీటిలో ఏది కరెక్ట్?. మూసీ ప్రాజెక్టుకు మేం వ్యతిరేకం కాదు.. అందులో జరుగుతున్న దోపిడీకి మాత్రమే వ్యతిరేకం.'అని కేటీఆర్ ప్రశ్నించారు. శాసనసభ నుంచి బీఆర్ఎస్ వాకౌట్ చేసింది. మూసీ ప్రాజెక్టుపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు కేటీఆర్ తెలిపారు. 'ప్రభుత్వం దగ్గర నిధులు లేవు.. ప్రణాళికలు లేవు. ఏడీబీ రుణం ఇవ్వలేదు. రూ.లక్షన్నర కోట్ల దోపిడీకి మేం వ్యతిరేకం. ప్రభుత్వ వైఖరికి నిరసనగా వాకౌట్ చేస్తున్నాం' అని ఆయన పేర్కొన్నారు.

# బ్రాహ్మణులు రాజకీయాల్లో బలపడాలి, శాసించే స్థాయిని చేరుకోవాలి.

**- ఉగాది శుభాకాంక్షలతో పాటు సామాజిక ఐక్యతకు పిలుపు**

**- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ శర్మ**

**హైదరాబాద్ వెలుతురు మార్చి 18:**



బ్రాహ్మణ బంధుమిత్రులకు, వివిధ రాజకీయ పార్టీలలో సేవలందిస్తున్న నా సోదర సోదరీమణులకు హృదయపూర్వకంగా ఉగాది శ్రీ పరాభవ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఇటీవల ఈ నెల 12వ తేదీన గాంధీ భవన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే బ్రాహ్మణ సమాజంపై చేసిన వ్యాఖ్యలపై కొన్ని విమర్శలు, ప్రతివిమర్శలు చోటుచేసుకున్నాయి. అయితే, ఆ వ్యాఖ్యలను ఆయనే గాంధీ భవన్ సాక్షిగా వెనక్కి తీసుకుంటూ, బ్రాహ్మణులను గౌరవిస్తున్నానని స్పష్టంగా ప్రకటించడం జరిగింది. దీనితో ఈ వివాదం ముగిసిందని నేను భావిస్తున్నాను. అందరూ కూడా అదే దృక్కోణంతో ముందుకు సాగడం మంచిది. మన బ్రాహ్మణ సమాజం సనాతన ధర్మాన్ని ఆచరిస్తూ, పరమేశ్వరుని ఆరాధిస్తూ జీవించే సమాజం. అయితే ఇటీవలి కాలంలో చిన జీయర్ స్వామివారుశివలింగాన్ని పూజించడం వల్ల అనేక రకాల సమస్యలు తలెత్తుతున్నాయి అని,శివలింగం ఇంటిలో ఉండకూడదని ,ఆదిశంకరాచార్యులు పిఠాలను సైతం విమర్శించారు .మన ఆచారాలను, మన విశ్వాసాలను కించపరిచే విధంగా మాట్లాడటం గమనార్హం. ఈ విషయాలపై కూడా మనం ఆలోచించాలి స్పందించాలి.యపి రాష్ట్రంలో ఒక శంకరాచార్య లను అవమానించింది.అయన తలపై వేరే మతానికి సంబంధించిన టోపీ పెట్టి సోషల్ మీడియాలో అవమానించడం జరిగింది .దీనిపై స్పందించిన వారు చాలా మంది ఉన్నారు .హిందూ ధర్మంలో (సనాతన ధర్మంలో) ఇలాంటి సంఘటనలు ఎన్నో ఉన్నాయి. కానీ ఇప్పుడు మనం అలాంటి తప్పులు జరగకుండా ఉండాలంటే మనం పాటించాల్సిన కొన్ని నియమాలు ఉన్నాయి .అవి పాటించడం ద్వారా మనం మన జీవితంలో ఎన్నో మార్పులు తెచ్చుకోవచ్చు అని నా అభిప్రాయం అయితే ఇది మాత్రమే కాదు,ప్రతి ఒక్కరూ భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే మనందరం ఒక తాటిపై నిలవాలి. చాణక్యుడు చంద్రగుప్తుని సామ్రాజ్యాధిపతిగా నిలబెట్టినట్లే, బ్రాహ్మణ సమాజం దగ్గర ఉన్న మేధస్సు, శక్తి, సామర్థ్యం అపారం. మనం కేవలం ఇతరులను విమర్శించడంలో కాకుండా, మన శక్తిని సానుకూల దిశగా వినియోగించుకోవాలి. బ్రాహ్మణులు, వైష్ణవులు,, నియోగులు, కరణాలు అనే భేదాలను పక్కన పెట్టి మనం ఒక్కటిగా ముందుకు సాగాలి. రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా బలపడుతూ దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలి. ప్రభుత్వాలు మారుతుంటాయి, కానీ బ్రాహ్మణ సమాజం ఎప్పుడూ ఒక పార్టీకి పరిమితం కాదు. మన లక్ష్యం సమాజ శ్రేయస్సు, దేశాభివృద్ధి, ప్రపంచ శాంతి. కావున మిత్రులారా, మనందరం ఐక్యంగా ఉండి, విభేదాలకు దూరంగా ఉంటూ, మన భవిష్యత్తును మనమే నిర్మించుకుందాం. శ్రీ పరమేశ్వరుడు, శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆశీస్సులు మన అందరిపై ఉండాలని ప్రార్థిస్తూ.. మరొక్కసారి మీ అందరికీ ఉగాది శుభాకాంక్షలు.

# ఉగాదికి సంబంధించి పురాణ గాథ ఇలా ఉన్నది



**ప్రసన్న కుమార్ శర్మ**
ప్రధాన కార్యదర్శి
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ

శ్రీ మహా విష్ణువును దర్శించుకునేందుకు నారదుడు ఓసారి వైకుంఠానికి వెళ్లాడు. ఈ సందర్భంగా వారి మధ్య ఆసక్తికరమైన విషయం చర్చకు వస్తుంది. అదేంటంటే విష్ణు లీలల గురించి. ఆ లీలలు, మాయలకు ఎవరైనా లోనవుతారేమో కానీ తనపై మాత్రం పని చెయ్యవంటూ విష్ణువుతో నారదుడు చెప్తాడు. ఒక్కసారిగా నవ్వేసిన విష్ణువు.. భూ లోకంలోని ఓ అడవిలో ఉన్న సెలయేరును చూపించి అందులో స్నానం చేయమని నారదుడికి సూచిస్తాడు. విష్ణువు చెప్పినట్లుగానే నారదుడు ఆ సెలయేరులో స్నానం చేస్తాడు. దీంతో ఒక్కసారిగా స్త్రీ రూపంలోకి మారిపోతాడు. అయితే తనకు గతమేమీ గుర్తుండదు. ఏమీ అర్థం కాని స్థితిలో అటూ ఇటూ తిరుగుతూ ఉండగా.. వేట కోసం అడవికి వచ్చిన ఓ రాజు స్త్రీ రూపంలో ఉన్న నారదుడిని చూసి మోహిస్తాడు.
ఆమెను ఒప్పించి వివాహం చేసుకుంటాడు. ఈ క్రమంలో వారికి 60 మంది కుమారులు జన్మిస్తారు. వారిని అల్లారు ముద్దుగా పెంచి పెద్ద చేస్తారు. కొన్నాళ్లకు వేరొక రాజ్యంతో వీరిపై యుద్ధం ప్రకటిస్తారు. ఈ మేరకు రాజుతో సహా 60 మంది కుమారులు యుద్ధలిభూమిలో ప్రత్యర్థి రాజు చేతిలో ప్రాణాలు కోల్పోతారు. విషయం తెలుసుకున్న రాణి రోదిస్తూ విష్ణువును ప్రార్థిస్తుంది. అప్పుడు విష్ణువు ప్రత్యక్షమై.. “నారదా.. నువ్వు ఎవరనేది ఇంకా గుర్తుకురాలేదా?” అంటాడు. తక్షణమే నారదుడు స్త్రీ రూపాన్ని వదిలి తన పూర్వ రూపంలోకి మారిపోయాడు. తనపై విష్ణు లీలలు పని చేయవని చెప్పిన నారదుడు.. విష్ణువు ఎదుట సిగ్గుతో తల వంచుతూ “దేవా.. నాపై ఎలాంటి లీలలు, మాయలు పని చేయవని అన్నందుకు గొప్ప గుణపాఠం నేర్పావు“ అని అంటాడు.
బ్రహ్మచారినైన తాను స్త్రీగా మారి మాతృత్వాన్ని రుచి చూశానని, ఇప్పుడు ఆ కుమారుల మరణాన్ని భరించలేకపోతున్నట్లు మొూరపెట్టుకుంటాడు. వారి జ్ఞాపకం శాశ్వతంగా నిలిచేలా చెయ్యమని శ్రీహరిని కోరతాడు. దీంతో ఆ అరవై మంది కుమారుల పేర్లు అరవై సంవత్సర నామాలుగా చిరస్థాయిగా నిలిపోతాయనే వరాన్ని నారదుడికి ఇస్తాడు. ప్రభవ నుంచి అక్షయ వరకూ 60 సంవత్సరాలను వారి పేర్లతోనే పిలుస్తారని చెప్తాడు. ఈ అరవై పూర్తయిన తర్వాత మరోసారి ప్రభవతో సంవత్సరాల చక్రం పునఃప్రారంభంలి అవుతుందని వరం ఇస్తాడు. కాగా, 60 సంవత్సరాల్లో 40వది అయిన

*పరాభవ నామ సంవత్సరంలోకి 19/03/2026 గురువారము ఉగాది పర్వదినం నుంచి అడుగుపెట్టాము!*




# విజయవాడలో మార్చి 28, 29 తేదీల్లో ఐజేయూ 11 వ ప్లీనరీ !

**వెలుతురు హైదరాబాద్/ చండీఘర్, మార్చి 18:**

ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ 11 వ ప్లీనరీ ( మహాసభలు) మార్చి 28, 29 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రాజధాని విజయవాడ ( అమరావతి) లో జరగనున్నట్లు ఐజేయూ అధ్యక్షులు కే.శ్రీనివాసరెడ్డి, సెక్రటరీ జనరల్ బల్విందర్ సింగ్ జమ్మూ , జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై ప్లీనరీ సమావేశాలను ప్రారంభిస్తారని, పలువురు కేంద్రమంత్రులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు అతిథు లుగా హాజరై సందేశాలు

Indian Journalists Union

ఇస్తారని వారు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఐజేయూ రెండవ ప్లీనరీ సమావేశాలు 1992 లో విజయవాడలో జరిగాయనీ, తిరిగి 34 ఏళ్ల తర్వాత 11 వ ప్లీనరీ కి ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆతిథ్యం ఇస్తోందని ఆ ప్రకటనలో వివరించారు. ఈ సమావేశాలకు దేశంలోని 25 రాష్ట్రాల నుండి ఎన్నికైన ప్రతినిధులు, ఆయా రాష్ట్రాల ఐజేయూ అనుబంధ యూనియన్ల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు , హాజరౌతారని తెలిపారు. ఈ సమావేశాల్లో దేశంలో నేడు మీడియా రంగంలో నెలకొన్న స్థితిగతులు , వృత్తిపరమైన సమస్యలు, ఇటీవల మీడియా స్వేచ్ఛకు ఎదురవుతున్న ప్రమాదాలు, సంస్థాగత విషయాలు, వంటింశాలపై చర్చలు జరుగుతాయని వారు ఆ ప్రకటనలో వివరించారు. మీడియా సంబంధిత అంశాలపై పది తీర్మానాలను ఆమోదించడంతోపాటు, వర్కింగ్ జర్నలిస్టుల వృత్తిపరమైన సమస్యల పరిష్కారం కోసం, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమ చర్యల సాధన కోసం చేపట్టాల్సిన భవిష్యత్ కార్యాచరణను సమావేశాలు ఖరారు చేస్తాయని ఆ ప్రకటనలో తెలిపారు. రానున్న రెండేళ్ల పదవీ కాలానికి నూతన జాతీయ కార్యవర్గ ఎన్నికలు కూడా ప్లీనరీలో జరుగుతాయని ఆ ప్రకటనలో తెలిపారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) చీఫ్ పాట్రన్ గా సి.రాఘవాచారి మీడియా అకాడమీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ అధ్యక్షునిగా, ఎ.పి.యు.డబ్ల్యూ.జే. అధ్యక్షుడు ఐ.వి.సుబ్బారావు ప్రధాన కార్యదర్శిగా ఏర్పాటైన ఆహ్వానసంఘం ప్లీనరీని విజయవంతం చేయడానికి చురుగ్గా కృషి చేస్తున్నదని యూనియన్ నాయకులు ఆ ప్రకటనలో వివరించారు.






# రాష్ట్రం సిగలో మరో మణిహారం

- **2న నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం**
- **రైతు ఉత్సవాలకు ముస్తాబు అవుతున్న నర్మెట్ట**
- **నేడుప్రదర్శన శాలలను ప్రారంభించనున్న మంత్రి తుమ్మల**
- **వ్యవసాయం, పశుసంవర్ధక అనుబంధ రంగాల స్టాల్స్**
- **22 వరకు కొనసాగునున్న రైతు ఉత్సవం**

**హైదరాబాద్,మార్చి18 వెలుతురు:**

రాష్ట్ర సిగలో మరో మణిహారంగా నిలిచే నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఈ నెల 22న ఘనంగా ప్రారంభంకానుంది. ఇప్పటికే అసెంబ్లీ స్పీకర్, మండలి చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇలా ప్రజా ప్రతినిధులందరికీ ఆహ్వానాలు అందజేసినట్టు తెలిపారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రభుత్వం నిర్వహించే రైతు ఉత్సవాల కోసం నర్మెట్ట కర్మాగార ప్రాంతం ముస్తాబు అవుతోంది. ఉగాది పర్వదినాన సాయంత్రం 4 గంటలకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల ప్రదర్శనశాలలను ప్రారంభించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామిలతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఈ రైతు మహోత్సవంలో వ్యవసాయం, పశుసంవర్ధక , అనుబంధ రంగాలకు సంబంధించిన మొత్తం 150 స్టాల్స్ ఏర్పాటు కానున్నాయి. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్యశాఖల విభాగాలు, విశ్వవిద్యాలయాలు, బ్యాంకులు, ఎఫ్.పి.ఓలు, స్టార్టప్ కంపెనీలు మరియు ప్రైవేట్ సంస్థలు తమ ఆధునిక సాంకేతికతలు, సేవలు, అవకాశాలను రైతులకు పరిచయం చేయనున్నాయి. బ్యాంకులు, ఎఫ్.పి.ఓలు, స్టార్టప్‌లు, ప్రైవేట్ కంపెనీల నిపుణులు, శాస్త్రవేత్తలతో రైతులు నేరుగా ముఖాముఖి చర్చించే ప్రత్యేక వేదికను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. రైతు ఉత్సవం ఈ నెల 22 వరకు



కొనసాగుతుంది. ప్రతి రోజు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక, మత్స్యశాఖ శాస్త్రవేత్తలు, అనుబంధ శాఖల అధికారులు, అవార్డు గ్రహీతలు,అభ్యుదయ రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించబడతాయి. నెల 22న సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించి రైతన్నలకు అంకితం చేయనున్నారు. అదే రోజున ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ దగ్గర 80 కోట్లతో నిర్మించే ర్గి÷నైరీ యూనిట్ కి శంకుస్థాపన కూడా చేయనున్నారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి గారు రైతులతో వ్యవసాయరంగంలోని కీలక అంశాలపై ప్రత్యక్షంగా ముఖాముఖి మాట్లాడనున్నారు. అలాగే ఈ వేదిక నుండే ముఖ్యమంత్రిగారు రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నారు. నర్మెట్టలో ప్రారంభమవుతున్న ఈ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ రైతులకు మైలురాయిగా నిలవనుంది. దీని ద్వారా ఆయిల్ పామ్ రైతుల సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గి, రైతుల ఆదాయం పెరుగుటకు దోహదపడనుంది. రైతులు మరియు ప్రజా ప్రతినిధుల విజజప్తి మేరకు, కేంద్ర ప్రభుత్వం నుండి ఎటువంటి మద్ధతు లేకపోయిన గత ఖరీఫ్ లో మొక్కజొన్న కొనుగోళ్లు చేసినట్లు, ఈ యాసంగి కూడా ప్రభుత్వం కొనుగోళ్లు చేయడానికి సిద్ధంగా ఉందని మంత్రి ఈ సందర్భంగా అన్నారు.

# సంపాదకీయం.. పరాభవనామ ఉగాది !



కాలం ఒక ప్రవాహం! కాలం దైవ స్వరూపం. నిరంతరంగా సాగుతూనే ఉంది. ఈ ప్రకృతి ఎప్పుడు మొదలయ్యిందో తెలియదు కానీ..మానవుడు తనకు ఊహ తెలిసి, జ్ఞానం సముపార్జించాక సూర్యచంద్రుల గతులను బట్టి..కాల నిర్ణయం చేశాడిన చెబుతారు. పురాణాల ప్రకారం కాలం అనంతం. కాలానికి తగ్గట్టుగా కర్మలు నెరవేర్చడంతోనే మనిషి 'జ్ఞాన ప్రయాణం' మొదలైంది. అదే ఈ యుగానికి.. 'ఆది' అయింది. కాల మహిమను గుర్తు చేసుకుంటూ తెలుగు వారు చేసుకునే మొదటి పండుగే ఉగాది! చైత్రమాసం...వసంత రుతువు కూడా కాలానికి మార్పుగా గుర్తించాలి. ఉగాది నుంచే బ్రహ్మదేవుడు సృష్టి ఆరంభించాడని, యుగాది కాస్తా ఉగాది అయ్యిందన్న ప్రచారం కూడా ఉంది. కాలాన్ని ఆపడం, దానికి ఎదురెళ్లడం ఎవరి తరమూ కాదు. అయితే, మనిషి తన అవసరాలకు అనుకూలంగా కాలాన్ని విభజించుకున్నాడు. అలా కాలాన్ని పరిశీలించుకుంటూ దానికి తగ్గట్లు నడుచుకుంటూ తన బుద్ధికి పదును పెట్టుకున్నాడు. అలా ఉగాది పండుగను తొలి అడుగుగా గుర్తించాడు. చైత్రశుద్ధ పాడ్యమి సూర్యోదయ సమయంలో బ్రహ్మ ఈ జగత్తును సంపూర్ణంగా సృష్టించాడు. అని సమాధానం చెప్పాడు. ఇది ఇలా ఉంచితే మన దేశంలో పుష్య-మాఘ మాసాలు పంటలు పండి ప్రకృతి రసభరితంగా ఉండేకాలం. ప్రజలు తమ శ్రమ ఫలితాన్ని కట్టెదుట చూస్తూ పొంగి పోతారు.ఇదే మొదట్లో మన సంవత్సరాది. దీనిని సూచించే దినం మకర సంక్రమణం.ఇది మార్గశిర-పుష్య-మాఘమాసాల మధ్యన వచ్చేది విషువత్కాలం. విషువత్కాలమంటే పగలూ రాత్రీ సరిసమానంగా ఉండే కాలం. సమరాంత్రిందివే కాలే విషువత్ అన్నాడు అమరసింహుడు. ఈ విషువత్తులు రెండు.మకర సంక్రాంత్రి అలాంటి విషువత్తు లలో ఒకటి. ఈనాటి నుంచి ప్రకృతిలో క్రొత్త క్రొత్త మార్పులు కలగడం ఆరంభం అవుతుంది.మనకొక సంవత్సరమైతే దేవతలకొక దినం. వారి దినం మేషంతో ప్రారంభమౌతోంది; మానవుడు ఋతువులు తన లెక్కలకు ముందు వెనుకలుగా రావడం చూచి, సూర్యచారాన్ని తక్కిన గ్రహాల చారాన్ని లెక్కలు కట్టసాగాడు.సూర్యుడు విషువత్తులో ప్రవేశించిన నాటినుంచి లెక్కకట్టి రాసులు విభజించాడు. ఈవిధంగా నభో మండలం- 12 భాగాలు అయినది. ఆరాసులతోనే మాస సంకేతం చేసుకున్నాడు. సూర్యుడు ఒక రాశినుంచి మరొకరాశికి ప్రవేశించడానికి దాదాపు 30, 31 దినాలవుతుంది. కాని చంద్రుని వృద్ధిక్షయాలతో ఏర్పడిన నెలకు, తర్వాత సూర్యమానపు నెలకూ క్రమంగా నెలవారా రావడం మొదలైంది. చంద్రమానానికి 19 సం.లకు ఏడు అదనపు నెలలు చేర్చి రెండు మానాలను సర్దుకోవలసి వచ్చించి.కనుకనే ప్రతి మూడోఏటా చంద్రమాన సం.లో ఒక అధిక మాసం వస్తూవుంటుంది. నిజానికి చంద్రమానమే వేదకాలం నుంచి ఆచరణలో ఉన్నదేమో!! సౌరమానం వ్యవహారంలో ఉన్న ప్రాంతాలలోనూ వైదిక కర్మలకు చంద్రమానాన్ని అనుసరించడమే దీని ప్రాచీనతకు ప్రమాణం. ఉత్తరాయణం వసంత రుతువు శుక్ష పక్షం ప్యాడ్యమి తిథి.. ఉగాది పండుగ ఈ ఏడాది మార్చి 19న వచ్చింది. అనాదిగా వస్తున్న ఈ ఉగాది.. 'యుగాది'. అన్న సంస్కృత పదం నుంచి పుట్టింది. మన వేదాలకు మంత్ర సృష్టి జరిగిన రోజు. సూర్యుడు మేషరాశిలో ప్రవేశించే రోజు. కాలం వసంతంలోకి అడుగు పెట్టిన రోజునే ఉగాది. పండుగగా, కొత్తసంవత్సరాదిగా తెలుగువాళ్లు జరుపుకుంటున్నారు. వివిధ రాష్ట్రాల్లో వివిధ పేర్లతో ఈ ఉగాది జరుపుకోవడం ఆచారంగా వస్తోంది. మన సంప్రదాయంలో ఏ పండుగను చూసినా అది ప్రకృతితో ముడిపడి ఉంటుంది. అందులోనూ ఉగాది అయితే దాన్ని ఏకోణంలో చూసినా ప్రకృతి ఆధారంగానే కనిపిస్తుంది. వసంత రుతువు వచ్చిందని తెలియజేసే పండుగఉగాది. ఉగాది నాటికి చుట్టు పక్కన ఏ చెట్టును చూసినా లేత ఆకులతో పచ్చగా కనువిందు చేస్తుంటుంది. ఆ సంతోషం కోయిల పాటల్లో, నెమలి నాట్యాల్లో కనిపిస్తుంది. ఉగాది పండుగ వెనక ఉన్న కథనాన్ని ఒక్కొక్కరూ ఒక్కో విధంగా చెప్తారు. ఉగాది.. 'ఉగ' అంటే నక్షత్ర గమనం. జన్మ ఆయుష్మ అని అర్థాలు ఉన్నాయి. వీటికి అది ఉగాది అంటే ఈ ప్రపంచంలో పుట్టిన ప్రతి జీవి ఆయుష్మడు మొదటిరోజునే ఉగాదిగా మారిందంటారు. చైత్ర శుద్ధ పాడ్యమి నాడే కలియుగం మొదలైందని.. త్రేతాయుగంలో ఉగాది రోజే శ్రీరాముడికి పట్టాభిషేకం జరిగిందని మరో కథనం.. ఈ రోజే శ్రీమహావిష్ణువు మత్స్యావతారంలో సోమకాసురుని సంహరించి వేదాలను బ్రహ్మకు అప్పగించాడని, బ్రహ్మదేవుడు సృష్టిని మొదలు పెట్టిన రోజే ఉగాదని అంటారు. మొదటి తెలుగు చక్రవర్తి శాలివాహనుడు. ఉగాది రోజునే సింహాసనాన్ని అధిష్టించాడనేది కూడా ప్రచారంలో ఉంది. ఉగాది రోజు నుంచే తెలుగు సంవత్సరం మొదలవుతుంది. కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగగా పేరుగాంచింది. అయితే, తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్టాల్లో్ర కూడా ఉగాదిని గొప్పగా జరుపు కుంటారు.. కర్నాటకలో ఉగాదిమహారాష్ట్రలో గుడిపాడ్వా, తమిళనాడులో 'పుత్తాండు అనే పేరుతో, కేరళలో 'విషు', పంజాబ్‌లో 'వైశాఖీ', బెంగాల్లో పొయ్లా బైశాఖ్ ' అనే పేర్లతో ఉగాది జరుపుకుంటారు. రెండు మూడు రోజుల ముందు నుంచే పండగ పనులు మొదలవుతాయి. ఉగాది రోజు పొద్దున్నే ఇంటిని శుభ్రం చేసుకుంటారు. తైల అభ్యంగన స్నానం చేసి గుమ్మానికి మామిడి తోరణాలు, వేపాకు తోరణాలు కడతారు. కొత్త బట్టలు వేసుకొని కొత్త కుండ కొనడంతో సందడి మొదలవుతుంది. ఒకవైపు పచ్చడి తయారు చేస్తుంటే..మరోవైపు వేడివేడిగా భక్ష్యాలు తయారవు తుంటాయి. ఉగాది పచ్చడి...వంటలు ఇష్టమైన దేవునికి నైవేద్యంగా పెట్టి కొత్త సంవత్సరం అంతా శుభం కలగాలని కోరకుంటారు. తర్వాత ఇంటిల్ల పాది పరగడపున ఉగాది పచ్చడి తిని, తర్వాత.. భక్ష్యాలు తింటారు. కొత్త పనులు, కొత్త వ్యాపారాలు కూడా ఉగాది నాడు మొదలు పెడుతుంటారు కొందరు. ఉగాది రోజు పంచాంగ శ్రవణం చేస్తారు. ఈ పంచాంగ శ్రవణం వినడం పట్ల ఈ సంవత్సరంలో జరగబోయే మంచి చెడులతో పాటు పరిణామాలు తెలుసుకుంటారు. కలియుగంలో నక్షత్ర ఫలితాలతో పాటు రాశిఫలాలు.. ఆదాయ వ్యయాలు, రాజపూజ్య అవమానాలు తెలుసుకుంటారు. ఇది జాగ్రత్తగా నడుచుకోవడానికి ఉపయోగపడుతుంది.

# ఉగాది పచ్చడి వైశిష్ట్యం

**- కాలంలో మార్పులను తట్టుకునే ఔషధం**

**శ్రీశైలం,మార్చి18( వెలుతురు):**

తెలుగువారి కొత్త సంవత్సరం ప్రారంభం కానుంది. తెలుగు పంచాంగం ప్రకారం చైత్రమాసం శుద్ధ పాడ్యమి రోజున ఉగాది పండుగతో కొత్త సంవత్సరం ఆరంభం కానుంది. ఈ ఏడాది ఉగాది పండుగ మార్చి 19న వచ్చింది. ఉగాది పండుగ రోజు అందరూ కచ్చితంగా ఉగాది పచ్చడి తినాలని పండితులు చెబుతుంటారు. అసలు ఆ రోజు ఉగాది పచ్చడి ఎందుకు తినాలి. ఎన్ని రోజులు వసంత గమన శుభవేళ.. పచ్చగా కళకళలాడే ప్రకృతి పరంగా.. రేవతి నక్షత్ర ప్రవేశంతో.. చైత్ర శుద్ధ పాడ్యమి గురువారం రోజున ఉగాది పండుగ .. శ్రీ పరాభవ నామ సంవత్సర కాలగమనం ఆరంభమవుతుంది. ఉగాది పచ్చడిని ఒక్కో చోట ఒక్కో విధంగా తయారు చేస్తుంటారు. అందులో తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే ఆరు రుచులను తప్పకుండా ఉండేలా చూస్తారు. ఈ పచ్చడి కోసం చెరకు, అరటి పళు ్ళ, మామిడి కాయలు, వేప పువ్వు చింతపండు, జామకాయలు, బెల్లం, జీలకర్ర, మిరపకాయ వంటివి వాడుతుంటారు. ఇన్ని కలిపి చేసిన ఉగాది పచ్చడిని ఒక మహాఔషధమని అంటారు పెద్దలు. ఈ ఉగాది పచ్చడిని ఈ పండుగ నుంచి శ్రీరామనవమి వరకూ లేదాచైత్ర పౌర్ణమి వరకు ప్రతిరోజూ ఉంటే శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని. ఆ సంవత్సరమంతా రోగాలేవీ దరిచేరవనే నమ్మకం కూడా ఉంది. ఆయుర్వేద శాస్త్రం ప్రకారం ఉగాది పచ్చడిని నింబకుసుమ భక్షణం...అశోకకళికా ప్రాశనం అంటారు. రుతువులలో వచ్చే మార్పుల వల్ల వచ్చే రోగాల నుంచి రక్షణగా, ఈ పచ్చడిని ఔషధంగా తీసుకోవడం పూర్వం నుంచే అనవాయితీగా వస్తోంది. పచ్చడిలో ఉండే వేప పువ్వు కడుపులో ఉన్న నులిపురుగులను చంపేస్తుంది. వేపగాలి ఆటలమ్మ అమ్మోరు వంటి అంటురోగాలను దగ్గరకి రానివ్వకుండా కాపాడుతుంది మామిడి యాంటీ వైరల్ లక్షణాలు కలిగి ఉంది. మిరియాలు దగ్గ జలుబు, పైత్యాలను అదుపులో ఉంచుతాయి. బెల్లం రక్తాన్ని శుద్ధి చేస్తుంది. చింతపండు మలబద్ధకాన్ని, నీరసాన్ని తగ్గిస్తుంది. ఉప్పు ఎండాకాలంలో వచ్చే హైడ్రేషన్ని తగ్గిస్తుంది. సంవత్సరం అంతా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సమానంగా తీసుకోవాలనే సందేశాన్ని కూడా ఉగాది పచ్చడి ఇస్తుంది. బెల్లం- తీపి అనేది సంతోషానికి, ఉప్పు- జీవితంలో ఉత్సాహానికి... వేప పువ్వు- చేదు బాధ తాలూకు అనుభవాలకు, చింతపండు- పులుపు నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులకు, పచ్చి మామిడి ముక్కల పులుపు- కొత్త సవాళ్లకు.. కారం సహనం కోల్పోయేట్టు చేసే పరిస్థితులకు సంకేతం అని చెప్తారు.ఉగాది పచ్చడి ఒక మహాఔషధమని పెద్దలు చెబుతుంటారు. ఈ ఉగాది పచ్చడిని శ్రీరామ నవమి వరకూ లేదా చైత్ర పౌర్ణమి వరకు ప్రతిరోజూ తీసుకోవాలి. అలా 9 లేదా15 రోజుల పాటు ఈ ఉగాది పచ్చడి తినడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందంటారు. ఉగాది పచ్చడిలో ఉండే వేప పువ్వు కడుపులో ఉన్న నులిపురుగులను చంపేస్తుంది. వేపగాలి ఆటలమ్మ, అమ్మోరు మొదలైన వ్యాధులను దగ్గరకు రానీయదు. మామిడి యాంటీ వైరల్ లక్షణాలు కలిగి ఉన్నది. ఇది కఫము, వాతము, పైత్యాలనే మూడు దోషాలను అదుపులో ఉంచుతుంది. మనకు వచ్చే జబ్బుల్లో చాలా వరకూ వీటివల్లే వస్తాయి.. 'శతాయుర్వ్రజ దేవయ సర్వ సంపత్రాయచ.. సర్వతిష్ట వినాశయ నిబంకదళ బక్షణమ్' అనే శ్లోకం పఠించి ఉగాది ప్రసాదాన్ని స్వీకరించాలి. పంచాంగ శ్రవణం వినాలి. మంచి ఆశయాలతో ముందడుగు వేయాలి. ఆ రోజున (మార్చి 19) పంచాంగాన్ని విన్న పక్షంలో ఏ గ్రహం మనకి అనుకూలంగా లేదో, ఎవరు మనకి సహాయకులో తెలిసి, ఏయే కష్ట నష్టాలో తెలుసుకొని వాటికి సంబంధించిన ప్రత్యామ్నాయ మార్గాలను ఎన్నుకోగలుగుతామని పండితులు చెబుతున్నారు.

# ఉగాది రోజు ఆలయదర్శనం శుభం

**వేములవాడ,మార్చి18( వెలుతురు):**

తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని మార్చి 19వ తేదీ గురువారం ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారంతా భక్తి శ్రద్ధలతో జరుపుకోనున్నారు. ఈ రోజు ఏం చేస్తే.. ఏడాదంతా అదే జరుగుతుందనే ఒక భావన తెలుగు ప్రజలలో బలంగా ఉంది. గతేడాది కొంత కష్టంగా ఉంది. ఈ ఏడాది అయినా బాగుంటుందా అని చాలా మంది అనుకుంటూ ఉంటారు. అలాంటి వారు ఉగాది పర్వదినం వేళ.. ఇలా చేయడం వల్ల ఏడాదంతా శుభ ఫలితాలు పొందవచ్చని పండితులు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల కష్టాలు తొలగి.. ఆనందంగా ఉండొచ్చని అంటున్నారు. కొత్త ఏడాది ఎలా ఉండబోతోంది.. గ్రహాల ప్రభావం ఏ రాశుల మీద ఎలా ఉందనేది పండితుల ద్వారా తెలుసుకోవచ్చు. ఈ పండగ రోజు.. దేవాలయానికి వెళ్లి దర్శనం చేసుకుంటే కుటుంబానికి శుభం కలుగుతుందని పండితులు చెబుతారు. ఆ రోజు పెద్దల ఆశీర్వాదం తీసుకోవాలి. అలా తీసుకోవడం వల్ల ఆయురారోగ్యాలు, విజయాలు కలుగుతాయి. ఉగాది వేళ.. మీకు తోచిన వాటిని దానం చేస్తే ఎంతో పుణ్యం కలుగుతుంది. అన్నదానం, వస్త్రదానం ఇలా ఏదైనా చేయవచ్చు. ఉగాది రోజు కొత్త పనులు ప్రారంభిస్తే మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి. చేపట్టిన పనుల్లో అడ్డంకులు ఉండవు. కొత్త ఏడాది మంచి ఆలోచనలతో ప్రారంభించాలి. ఉగాది నుంచి ఈ ఏడాది అంతా బాగా కలిసి రావాలని మనస్సులో సంకల్పం చెప్పుకొని.. కొత్త పనులు ప్రారంభించాలి. ఉగాది రోజు గణపతి ఆలయానికి వెళ్లి గరికను సమర్పిస్తే శుభం కలుగుతుంది. ఎర్రటి పుష్పాలను సమర్పిస్తే.. శు భ ఫలితాలు కలుగుతాయి. వినాయకుడు విఘ్నాలను తొలగిస్తాడు. ఈ రోజు ఓం గం గణపతయే నమ: అంటూ సాధ్యమైనన్ని సార్లు ఈ మంత్రాన్ని స్మరణ చేసుకోవాలి. ఉగాది రోజు ఇలా చేయడం వల్ల ఏడాదంతా ఐశ్వర్యం, ఆనందం, శుభాలు కలుగుతాయి.

# "బీసీ ఓట్లు కావాలి.. కానీ బీసీ సీఎం వద్దా?"



**మన్నారం నాగరాజు**
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

*భారతదేశ ప్రజాస్వామ్యం ఒక గొప్ప విశ్వాసంపై నిలబడి ఉందని మనం తరచుగా చెబుతుంటాం. ప్రజలు ఓటు వేస్తారు, నాయకులు హామీలు ఇస్తారు, ఆ హామీలు నెరవేరుతాయని ప్రజలు నమ్ముతారు,ఈ చక్రం సజావుగా నడుస్తూ ఉండటం ప్రజాస్వామ్యానికి ప్రాణాధారం. కానీ ఈ విశ్వాసం ఒకసారి దెబ్బతింటే, అది కేవలం ఒక పార్టీ లేదా ఒక ప్రభుత్వంపై విమర్శలకే పరిమితం కాదు, అది మొత్తం వ్యవస్థపైనే అనుమానాలను రేకెత్తిస్తుంది. తెలంగాణ రాజకీయాల్లో ఇటీవల బీసీల ప్రాతినిధ్యం చుట్టూ జరుగుతున్న చర్చలు ఈ విశ్వాసాన్ని మళ్లీ పరీక్షిస్తున్నాయి.*

తెలంగాణలో బీసీలు జనాభాలో ఒక పెద్ద వర్గం. ఎన్నికల సమయంలో ప్రతి రాజకీయ పార్టీ కూడా బీసీ ఓట్లను ఆకర్షించేందుకు పెద్ద ఎత్తున హామీలు ఇస్తుంది. "సామాజిక న్యాయం", "ప్రతినిధ్యం", "అధికారంలో భాగస్వామ్యం" వంటి పదాలు సభలలో, మేనిఫెస్టోల్లో ప్రతిధ్వనిస్తాయి. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలు ఎంతవరకు అమలవుతున్నాయన్న ప్రశ్న మాత్రం ఇంకా సమాధానం కోసం ఎదురు చూస్తూనే ఉంది. ముఖ్యంగా బీసీ ముఖ్యమంత్రి అంశం, కీలక పదవుల్లో బీసీలకు ప్రాధాన్యం వంటి విషయాలు పదేపదే ప్రస్తావనకు వస్తున్నప్పటికీ, ఆచరణలో మాత్రం మార్పు అంత స్పష్టంగా కనిపించడం లేదు.




ఇది కేవలం ఒక రాజకీయ వ్యూహం మాత్రమేనా? లేక నిజంగా సామాజిక సమానత్వం పట్ల ఉన్న నిబద్ధతనా? అన్న సందేహం ప్రజల్లో పెరుగుతోంది. బీసీలకు సంబంధించిన సమస్యలు ఎన్నికల సమయంలో మాత్రమే గుర్తుకు వచ్చి, తరువాత అవి మరచిపోతే, అది ప్రజాస్వామ్యంలోని విశ్వాసాన్ని దెబ్బతీసే అంశంగా మారుతుంది. ఎందుకంటే ప్రజలు కేవలం ఓటర్లే కాదు, వారు ఈ వ్యవస్థకు భాగస్వాములు. వారి ఆశలు, ఆకాంక్షలు నెరవేరకపోతే, అది ఒక వర్గానికే కాకుండా మొత్తం సమాజానికి నష్టాన్ని కలిగిస్తుంది.

ప్రజాస్వామ్యం అంటే కేవలం ఎన్నికలు గెలవడం కాదు, ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కూడా అంతే ముఖ్యమైనది. బీసీల ప్రాతినిధ్యం విషయంలో నిజమైన మార్పు తీసుకురావాలంటే, మాటలకే పరిమితం కాకుండా చర్యల్లో స్పష్టత ఉండాలి. లేకపోతే, "హామీలు ఒకటి అమలు మరొకటి" అనే భావన బలపడుతూ, ప్రజల్లో వ్యవస్థపైనే నమ్మకం తగ్గిపోతుంది. ఇక ఇటీవల మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి చేసిన వ్యాఖ్యలు,జగ్గారెడ్డికి పిసిసి అధ్యక్ష పదవి ఇస్తే వంద సీట్లు గెలుస్తామని చెప్పడం, కేవలం ఒక రాజకీయ అంచనా కాదు. అది ఒక పెద్ద వాస్తవాన్ని బయటపెట్టింది. బీసీల నాయకత్వం పార్టీకి విజయాన్ని తెచ్చిపెట్టగలదని ఒకవైపు అంగీకరిస్తూనే, అదే నాయకత్వాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లడంలో ఎందుకు వెనుకంజ వేస్తున్నారు? ఇదే ప్రశ్న ఇప్పుడు సమాజంలో "బీసీ ఓట్లు కావాలిడ కానీ బీసీ సీఎం వద్దా?" అనే నినాదంగా మారింది. ఈ ప్రశ్న కొత్తది కాదు. భారతదేశంలో "సామాజిక న్యాయం" అనే భావన ఎప్పటినుంచో రాజకీయాల్లో వినిపిస్తున్నా, అది కార్యరూపంలోకి మారిన సందర్భాలు మాత్రం పరిమితంగానే ఉన్నాయి. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ వంటి మహనీయులు నిర్మించిన రాజ్యాంగం సమానత్వాన్ని హామీ ఇచ్చింది. కానీ ఆ సమానత్వం కేవలం చట్టపరమైన హామీగా మిగిలిపోతే, అది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురాలేదు.

తెలంగాణ సామాజిక నిర్మాణం చూస్తే, బీసీలు ఒక కీలక శక్తి. గ్రామీణ వ్యవస్థలో వ్యవసాయానికి మద్దతుగా ఉండే వృత్తులు, పట్టణాల్లో చిన్న వ్యాపారాలు, సేవారంగం,ఇవన్నింటిలోనూ బీసీల పాత్ర అమూల్యం. సంఖ్యాపరంగా కూడా వారు గణనీయమైన వర్గం. కానీ ఈ సంఖ్యా బలం రాజకీయ నిర్ణయాధికారంగా మారడంలో ఎందుకు విఫలమవుతోంది? ఇదే అసలు ప్రశ్న. స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు దాటిపోయాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా, బీసీ వర్గానికి ముఖ్యమంత్రి పదవి కానీ ఉపముఖ్యమంత్రి పదవి దక్కలేదు. ఇది కేవలం యాదృచ్ఛికమా? లేక ఇది వ్యవస్థలో ఉన్న లోతైన అసమానతకు ప్రతిబింబమా? ఈ ప్రశ్నకు సమాధానం వెతికితే, రాజకీయాల అసలు స్వరూపం బయటపడుతుంది. ఎన్నికల సమయంలో ప్రతి పార్టీ "సామాజిక న్యాయం" అనే నినాదాన్ని ముందుకు తెస్తుంది. తెలంగాణలో కూడా అదే జరిగింది. బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కామారెడ్డి డిక్లరేషన్ వంటి హామీలు బీసీ వర్గాల్లో భారీ ఆశలను కలిగించాయి. కానీ ఎన్నికలు ముగిసిన తర్వాత, ఆ హామీలు కార్యరూపంలోకి రావడంలో ఆలస్యం లేదా నిర్లక్ష్యం కనిపిస్తే, ఆ ఆశలు నిరాశగా మారడం సహజం.

ఇక్కడే ఒక ముఖ్యమైన వ్యత్యాసం కనిపిస్తుంది. సంక్షేమ పథకాలు ఒక వర్గానికి తాత్కాలిక ఉపశమనం ఇవ్వగలవు. కానీ అధికారంలో భాగస్వామ్యం మాత్రమే ఆ వర్గానికి నిజమైన గౌరవాన్ని ఇస్తుంది. ఒక బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి అవడం అనేది కేవలం ఒక వ్యక్తిగత విజయమే కాదు, అది ఒక సామాజిక వర్గానికి గుర్తింపు, ఆత్మగౌరవం, మరియు రాజకీయ శక్తి.

కొంతమంది "ముఖ్యమంత్రి పదవి కులం ఆధారంగా ఇవ్వడం సరైంది కాదు" అని వాదిస్తారు. ఇది ఒక విధంగా సరైన వాదన. ప్రజాస్వామ్యంలో ప్రతిభ, సామర్థ్యం ముఖ్యమైనవి. కానీ అదే సమయంలో ప్రాతినిధ్యం కూడా అంతే ముఖ్యమైనది. ఒక వర్గం దశాబ్దాలుగా నిర్ణయాధికారంలో భాగస్వామ్యం లేకుండా ఉంటే, అది సమానత్వానికి విరుద్ధం. కాబట్టి ప్రాతినిధ్యం కోసం డిమాండ్ చేయడం ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమే.

తెలంగాణ రాజకీయాల్లో ఇది మరింత స్పష్టంగా కనిపిస్తోంది. బీసీలు ఓటు బ్యాంక్‌గా కీలక పాత్ర పోషిస్తున్నారు. ఎన్నికల సమయంలో ప్రతి పార్టీ వారి మద్దతు కోసం పోటీ పడుతోంది. కానీ అదే బీసీలకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వడంలో సంకోచం కనిపించడం, రాజకీయాల ద్వంద్వ వైఖరిని బయటపెడుతోంది.

ఇది కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సంబంధించిన విమర్శ కాదు. దేశవ్యాప్తంగా కూడా ఇదే ధోరణి కనిపిస్తుంది. బీసీలను రాజకీయంగా వినియోగించడం సులభం, కానీ వారిని నాయకత్వ స్థాయికి తీసుకురావడం మాత్రం సంక్లిష్టంగా మారుతోంది. ఈ పరిస్థితి కొనసాగితే, ప్రజల్లో నిరాశ పెరుగుతుంది. ఆ నిరాశ చివరికి ప్రజాస్వామ్యంపై నమ్మకాన్ని దెబ్బతీస్తుంది.

కాంగ్రెస్ పార్టీ విషయానికి వస్తే, అది చారిత్రాత్మకంగా "సామాజిక న్యాయం" అనే భావనను ప్రోత్సహించిన పార్టీగా చెప్పుకుంటుంది. కానీ తెలంగాణలో బీసీ సీఎం విషయంలో ముందుకు రాకపోవడం, కాంగ్రెస్ పార్టీపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఒకవైపు బీసీలకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పడం, మరోవైపు అత్యున్నత పదవిలో వారికి అవకాశం ఇవ్వకపోవడం,ఇది విరుద్ధమైన సంకేతాలను పంపుతోంది.

ఇక్కడ ఒక ముఖ్యమైన అంశం గుర్తుంచుకోవాలి. నాయకత్వం అనేది కేవలం రాజకీయ వ్యూహం కాదు, అది ఒక విలువ. ఒక పార్టీ నిజంగా సామాజిక న్యాయాన్ని నమ్మితే, అది తన నిర్ణయాల్లో కూడా ప్రతిబింబించాలి. బీసీలకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వడం అనేది కేవలం ఒక రాజకీయ నిర్ణయం కాదు, అది ఒక సామాజిక ప్రకటన.

ప్రజాస్వామ్యంలో ప్రతి వర్గానికి సమాన అవకాశాలు ఉండాలి. ఇది కేవలం రాజ్యాంగ హామీ మాత్రమే కాదు, అది ఒక నైతిక బాధ్యత కూడా. బీసీలు దశాబ్దాలుగా తమ పాత్రను పోషిస్తూ వస్తున్నారు. ఇప్పుడు వారు నాయకత్వాన్ని కోరడం సహజం. అది కేవలం రాజకీయ ఆకాంక్ష కాదు, అది ఒక సామాజిక అవసరం.

ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు వచ్చి బీసీ సీఎం ఇవ్వాలా అనే ప్రశ్న ఇప్పుడు కీలకంగా మారింది. ఇది కేవలం ఒక పార్టీకి సంబంధించిన నిర్ణయం కాదు, ఇది తెలంగాణ రాజకీయాల భవిష్యత్తును నిర్ణయించే అంశం. ఒకవేళ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటే, అది చరిత్రలో ఒక మలుపు అవుతుంది. లేకపోతే, అది మరో కోల్పోయిన అవకాశం అవుతుంది.

మొత్తానికి, "బీసీ ఓట్లు కావాలిడ కానీ బీసీ సీఎం వద్దా?" అనే ప్రశ్నకు సమాధానం ఇవ్వాల్సిన సమయం వచ్చింది. ఇది కేవలం ఒక నినాదం కాదు, ఇది ఒక వాస్తవం. ఈ వాస్తవాన్ని అంగీకరించి, దానికి తగిన నిర్ణయాలు తీసుకోవడం ద్వారా మాత్రమే ప్రజాస్వామ్యం మీద ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవచ్చు.లేకపోతే, హామీలు మాటలుగానే మిగిలిపోతాయి అనేది నగ్న సత్యం.

## నవోదయ పాఠశాలలో సీటు పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు పూజరి రమేశ కూతురు పూజరి సమన్వి



**మంచాల వెలుతురు మార్చి 18:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన పూజరి స్వాతిప్రభుత్వ ఉపాధ్యాయుడు పూజారి రమేశ పెద్ద కూతురు పూజరి సమన్వి ఆరుట్లగ్రామం లోని పుడమి పాఠశాలలో5వ తరగతి చదు వుతూ గత డిసెంబర్ లో జరిగిన నవోదయ ప్రవేశపరీక్ష రాయడం జరిగింది మంగళవారం నాడు విడుదలైన ఫలితాలలో పూజరి సమన్వి 88.75శాతం మార్కులతో 69వర్యాంక్ సాధించి2026 సంవత్సరానికి నవోదయ7పాఠశాలలో 6వ తరగతి సీటుకు సెలెక్ట్ కావడం జరిగింది.ఈ సంద ర్భంగా సమన్విని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి అనురాధ మేడం రమణ టీచర్ల బృందం మరియు కుటుంబ సభ్యులు అభినందించారు ఈశుభ సందర్భంగా తల్లిదండ్రులు పూ జరి స్వాతి రమేశలు పాఠశాల టీచర్ల బృందంను శాలువాలతో సన్మానించి స్వీట్లుపంచిపెట్టారు చిన్నారి సమన్వి మాట్లాడుతు నవోదయ పాఠశాలలో చేరి మరింత బాగాచదువుతానని అన్నా రు కార్యక్రమంలో పుడమి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఆరుట్ల గ్రామ పాడి రైతులకు గొప్ప శుభవార్త

**- ఆరుట్ల హెరిటేజ్ పాలడైరీ నిర్వాహకుడు బైకని మహేందర్ యాదవ్**



**మంచాల వెలుతురు మార్చి 18:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో హెరిటేజ్ పాలడైరీ నిర్వాహకుడు బైకనిమహేందర్ యాద వ్ మాట్లాడుతూతెలుగు నూతన పరాభవ ఉగాది పండుగ సందర్భంగా హెరిటేజ్ డైరీలో పాలు పోసే రైతులకుఆవుపాలకు1.80పై.ల ధర పెంపు మరియు ఒక లీటరు పాలకు 0.60పై.ల బోన స్ కూడా అందిస్తుంది అన్నారు అలాగే హెరిటేజ్ లో పాలుపోసే రైతులకు2లక్షల ప్రమాద బీమా మరియు ఏదైనా ప్రమాదసంఘటనలో గాయాల పాలై ఆసుపత్రిలోచికిత్సపొందితే 50వేల రూ పాయల ఆర్థిక సహాయం అందిస్తున్నారు మరియు ఆవులు బర్రెలు తెచ్చుకోవాలనుకున్న రైతులకు తక్కువ వడ్డీకి రుణసౌకర్యం కలదు అని అన్నారు హెరిటేజ్ పాల డైరీలో పాలుపోసే రైతులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు

## బాబు జగ్జీవన్ రావ్ కూల్చివేత ఘటనపై హైకోర్టు అడ్వకేట్ కంప్లైంట్ ఇన్ హెచ్ ఆర్ సి

**బషీర్బాగ్ వెలుతురు 18 మార్చి:**



బాబు జగ్జివన్ రామ్ విగ్రహ కూల్చివేతేపై పలువురు యువ న్యాయవాదులు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ను ఆశ్రయించారు. సూర్యాపేట జిల్లా గొట్టిపర్తి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబెడ్కర్, జగ్జివన్ రామ్ విగ్రహాలను... జనవరి 3న ఏర్పాటు చేసుకున్నట్లు... గ్రామ యువకులు, న్యాయవాదులు కమిషన్ కు వివరించారు. అయితే ఇటీవలే బాబు జగ్జివన్ రామ్ విగ్రహంను గుర్తు తెలియని వ్యక్తులు కూల్చి వేశారని... దీనిపై జిల్లా కలెక్టర్, తుంగతుర్తి ఎమ్మార్వోకు, పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఇంత వరకు కూల్చివేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోకుండా అదే స్థలంలో ఈనెల 21న మరో వ్యక్తి విగ్రహన్ని పెట్టడానికి పోలీసులు సహకరిస్తున్నారని వారు అనుమానం వ్యక్తం చేశారు. ఇలాంటి దుశ్యర్యకు పాల్పడ్డ వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని.తిరిగి యధాస్థానంలో బాబు జగ్జివన్ రామ్ నూతన విగ్రహం ఏర్పాటు కు అనుమతించాలని హెచ్చార్సీ కి విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ హామీలను అమలు చేయడంలో విఫలమైంది..

**- రాజేంద్రనగర్ బిజెపి నేతలు**





**రాజేంద్రనగర్ వెలుతురు మార్చి 18:**
రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని రాజేంద్రనగర్ బిజెపి నేతలు అన్నారు. ఈ మేరకు బుధవారం రోజున రాజేంద్రనగర్ తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, రైతులకు రైతు భరోసా, పేదలకు ఇళ్లు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెన్షన్లు వంటి కీలక అంశాల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.మండలంలో రైతులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఆసరా పెన్షన్లు అర్హులకు అందడం లేదు. భూ సమస్యలు పరిష్కారం కాలేదు. ప్రాథమిక సదుపాయాలు కూడా గ్రామాల్లో సరిగా లేవు. ధృవీకరణ పత్రాల జారీలో ఆలస్యం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, మండలంలోని అన్ని ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బీజేపీ తరపున వారు ఈ సందర్భంగాడిమాండ్ చేశారు

## బీసీలను అవమానపరిచే విధంగా మాట్లాడిన కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మంత్రివర్గం నుండి తొలగించాలి

**- బలహీన వర్గాలకు చెందిన వ్యక్తి టీపీసీసీ అధ్యక్షునిగా ఉంటే ఇంత ఓర్వలేని తనమా**

**- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు మార్చి 18:**
జనాభాలో 60 శాతం పైగా ఉన్న బీసీలను అడుగడుగునా అవమానిస్తూ, ఆత్మగౌర వాన్ని, దెబ్బతీస్తు బీసీల ద్రోహిగా మారి, కులగజ్జితో వ్యవహరిస్తున్న రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మంత్రి పదవి నుండి తక్షణమే తొలగించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. నిన్న అసెంబ్లీ లాబీలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షుడిగా జగ్గారెడ్డి అయితే 100 సీట్లు గెలుస్తామని,పార్టీ రాష్ట్రంలో ఇంకా పుంజుకుంటుందనీ మాట్లాడడం చూస్తే బీసీలపై ఆయనకు బిసిల పట్ల పచ్చి వ్యతిరేకత ఉన్నట్లు స్పష్టం అవుతుందని లింగంగౌడ్ అన్నారు.ఆ విధంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడటాన్ని నిరసిస్తూ పట్టణంలో నిరసన వ్యక్తం చేశారు.టీపిసిసి అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ నియమాకం జరిగిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణన జరగడం,కాంగ్రెస్ పార్టీ పదవుల నియామకాలు 70 శాతం బహుజనులకు కేటాయించడం, డిసిసి అధ్యక్షులు నియామకాలలో బీసీలకు ప్రాధాన్యత కల్పించడం, ఎమ్మెల్సీ పదవులలో బీసీ ఎస్సీ ఎస్టీ మహిళ కేటాయించడం, నిన్న మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలలో బీసీలు పెద్ద ఎత్తున గెలవడంతో, ఇది జీర్ణించుకోలేని కోమటిరెడ్డి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను తొలగిస్తే రెడ్డి రాజ్యం కు అడ్డు ఉండదని ఉద్దేశంతో కోమటిరెడ్డి బలుపెక్కిన మాటలు మాట్లాడుతున్నాడని లింగంగౌడ్ మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానశీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న మంత్రి కోమటిరెడ్డిని మంచి వర్గం నుండి తక్షణమే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు, దోనేటి శేఖర్ సత్య ప్రకాష్ నాయుడు, సురేష్ యాదవ్ మురళీకృష్ణ ప్రశాంత్ రవితేజ హేమంత్ ఆర్యన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరుట్ల గ్రామంలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ మహామ్మాయి దేవి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**- శ్రీ శ్రీ శ్రీ మహామ్మాయి దేవికి ప్రత్యేక పూజలు చేసిన గ్రామసర్పంచ్ మానిపాటి శోభాకుమార్, ఉపసర్పంచ్ నూకంరాజు ముదిరాజ్**





**మంచాల వెలుతురు మార్చి 18:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో విశ్వకర్మసంఘం కులస్తులఆరాధ్య దైవమైన శ్రీ శ్రీ శ్రీ మహ మ్మాయి దేవిబ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయితేదీ18-3-2026 బుధవారంరోజు ఉద యం 7:56 గంటలకు గణపతిపూజ పుణ్యావాచనం9:45గంటలకు అమ్మవారిఅభిషేకం అలంకరణ 10:35 గంటలకు పూర్ణాహుతి హోమం అనంతరం మహా నైవేద్యంరాత్రి 9:00గంటలకు భజన మరియు సాంస్కృతిక కార్యక్రమాలు19-3-2026గురువారం రోజు ఉగాది పూజ కార్యక్రమలు జరుగుతాయి20-3-2026శుక్రవారం రోజు ఉదయం 11:25గంటలకు అమ్మవారిబోనాలు మరి యువడి బియ్యం కార్యక్రమాలు అనంతరం వనమహోత్సవ కార్యక్ర మాలు 21-3-2026 శనివారం రోజు మధ్యాహ్నంఅమ్మవారి వడి బియ్యం ప్రసాదం కార్యక్రమాలు జరుగుతాయి అనివిశ్వక ర్మ సంఘంపెద్దలు తెలిపారు శ్రీశ్రీశ్రీ మాహమ్మాయి దేవి బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన గ్రామసర్పంచ్ మానిపాటి శోభాకుమార్ ఉపసర్పంచ్ నూక రాజుముదిరాజ్ వార్డుసభ్యులు అనంతరం విశ్వకర్మ సంఘం పెద్దలు గ్రామపంచాయతీ పాలక మండలి సభ్యులను గ్రామసర్పంచ్ ఉపసర్పంచ్ ను శాలువలతో ఘనంగాసన్మానించి తీర్థప్రసా దాలు అందజేశారు ఈసందర్భంగా విశ్వకర్మ సంఘంపెద్దలు మాట్లాడుతూ మహామ్మాయి దేవి దే వాలయం ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించబడుతాయి ఈ ఉత్స వాలను విశ్వకర్మలు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించడం ప్రత్యేకత అమ్మవారిఆలయం పరిసరా లు ఈవేళ ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోతాయిఅమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందుతారుబ్రహ్మోత్సవాల సమయంలో పూజలు హోమాలు ప్రత్యేక అలంకరణలు జరుగుతా యి బుగ్గజాతర రోడ్ అంతా దీపాలతోపూలతో అలంకరించబ డుతుంది ఉత్సాహంతో కళ కళ లాడుతుంది. సాంప్రదాయ వాద్యాలు హారతులు ప్రసాదాల పంపిణీ ఈఉత్సవాలకు మరింతశోభను తీసుకువస్తాయి ఈబ్రహ్మోత్సవాలు గ్రామప్రజల ఐక్యతను భక్తిని ప్రతిబింబించే ముఖ్యమైన వేడుకగా నిలుస్తాయిఅని అన్నారు ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి చిలుకల వెంక టేష్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పున్నంరాము రావులజంగయ్య మంద మాధవి మోహన్ రెడ్డి లాలగారి మణెమ్మ విశ్వకర్మ సంఘం పెద్దలు విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు నరేష్ చారి ఉపా ధ్యక్షుడు పురుషోత్తమాచారి కోశాధికారి కొల్లోజు శంకరాచారి పెద్దలు కొల్లోజు జంగాచారి శాలు వాచారి ఆంజనేయులుచారి మధుచారి భూషణాచారి నరసింహచారి వెంకటాచారి విశ్వకర్మ సం ఘం మహిళలు తదితరులుపాల్గొన్నారు

## ఆరుట్ల గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మెగా హెల్త్ క్యాంప్

**- హెల్త్ క్యాంపును ప్రారంభించిన ఆరుట్ల గ్రామసర్పంచ్ మానిపాటి శోభ కుమార్**





**మంచాల వెలుతురు మార్చి 18:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భా గంగాతెలంగాణ ప్రభుత్వంజిల్లావైద్య మరియు ఆరోగ్య శాఖరంగారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరుట్ల గ్రామప్రజలకు ప్రభుత్వంమెరుగైన ఆరోగ్యసేవలు అందించేందుకు నిర్వహిస్తున్న.ఆరుట్ల గ్రామంలోప్రాథమిక ఆరోగ్య కేంద్రం.వద్ద మెగా హెల్త్.ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99రోజుల ఆరో గ్య క్యాంపునకు డిప్యూటీడి ఎమ్ హెచ్.ఓ డాక్టర్.లక్ష్మి ప్రసన్న పి.హెచ్.సి.వైద్యాధికారులు డాక్టర్ పల్లవి.గ్రామ సర్పంచ్ శోభకుమార్ రిబ్బన్ కట్ చేసి క్యాంపు ప్రారంభించారు ఈకార్యక్రమంలో ఉ పసర్పంచ్ నూకంరాజు ముదిరాజ్ గ్రామకార్యదర్శిచిలుకలవెంకటేష్ వార్డు సభ్యులు పున్నం రా ము సాతిరిసత్యం మంద మాదవి రావుల జంగయ్య లాలగారి మణెమ్మ కొండిగారి శ్రవణ్ పంది శేఖర్ మానిపాటి భానుప్రసాద్ మహమ్మద్ ఇమ్రాన్ ఈ మెగాహెల్త్ క్యాంపులో పాల్గొన్న ప్రత్యేక వైద్యనిపుణులు నేత్ర వైద్యుడుడాక్టర్ కురేషీ కంటి వైద్య సహయకులు రవికుమార్ చిన్నపిల్లల వైద్యుడుడాక్టర్ సిహెచ్ కిరణ్ రెడ్డిజనరల్ మెడిసిన్ డాక్టర్ తేజస్విని ఆర్థోపెడిక్ డాక్టర్ సుస్మా. ప్ర సూతి గైనకాలజీ డాక్టర్ మమత దంత వైద్యులు డాక్టర్ నూర్ రేష్మా.వివిధ డాక్టర్స్ పాల్గొని వి విద గ్రామాలప్రజలకు రకరకాల వైద్యసేవలు అందించారు ఈశిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారి వివరాలు జనరల్ మెడిసిన్ 90మందిప్రసూతి.గైనకాలజీ గైనకాలజీ70 మంది ఆఫ్తాల్మాల జీ 111మందిపీడియాట్రిషన్ 41మందిఆర్థోపెడిక్101దంతవైద్యశికిత్స 60మొత్తం473 మంది ఆరోగ్యమిషన్ 99రోజుల కార్యక్రమంలో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరంలో.అవసరమైన వా రికి వైద్యపరీక్షలు నిర్వహించి.మందులు ఉచితంగా పంపిణీ చేశారు జరిగింది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామయ్య జే శంకర్ సిహెచ్ఓ ఆరుట్ల డిప్యూటి ప్యారమెడికల్ ఆఫీసర్ మసూద్ అలి పబ్లిక్ హెల్త్ నర్స్ పార్మసిస్ట్ విక్టర్ జయకర్ స్టాప్ నర్స్ఎమ్ ఎ ల్ హెచ్ పిడాక్టర్స్ వెంకటేష్.అనీ ఫా డాటఎంట్రీ అపరేటర్ ల్యాబ్ టెక్నిసియన్ వెంకటేష్ శ్రీమతి.బ్రిజితఆరోగ్యబోదకురాలుమరి యుఆశ కార్యకర్తలు ప్రజలుపాల్గొన్నారు



బీసీ సంక్షేమ సంఘం నాయకులు గుండెపూరి సత్యనారాయణ గారి తల్లి గారైన కమలమ్మ గారు కాలం చేశారు. బుధవారం రోజున "పెద్దకర్మ" సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య బాసాని గిరి తుకారాం సైదులు ఉన్నారు

**మిర్యాలగూడ వెలుతురు మార్చి 18:**

## ఇఫ్తార్ విందు లో పాల్గొన్న హిమాయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 18:**
బుధవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ డివిజన్లోని మార్వెల్ ఫంక్షన్ హాల్ లో ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతులుగా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముజాయిద ఆలం ఖాన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వినోద్ రెడ్డి మరియు ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షుడు ముతా రోహిత్ ఏఐసిసి ఇంచార్జ్ చేతన్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ నాయకుడు పీసీసీగా ఉంటే కోమటిరెడ్డికి వచ్చిన కష్టం ఏమిటి?

**- నిప్పులు చెరిగిన పొలగాని వెంకటేష్ గౌడ్**

**- బీసీల ప్రాతినిధ్యంపై కోమటిరెడ్డి 'వేటు'?**



**హైదరాబాద్, వెలుతురు మార్చి 18:**
తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో సామాజిక చిచ్చు రేగుతోంది. సీనియర్ నేత, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సొంత పార్టీలోని బీసీ నేతల ఆగ్రహానికి కారణమవుతున్నాయి. ప్రస్తుతం బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తుంటే, ఆ పదవిపై కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలు బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పొలగాని వెంకటేష్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**బీసీలు ఓటు బ్యాంకు మాత్రమేనా?**

బుధవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన పొలగాని, కోమటిరెడ్డి వైఖరిని ఎండగట్టారు. "రాష్ట్రంలో మెజారిటీ జనాభా ఉన్న బీసీలను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తున్నారా?" అని ఆయన నిలదీశారు. పీసీసీ పదవిలో ఒక బీసీ బిడ్డ ఉండటం చూసి ఓర్వలేకనే, జగ్గారెడ్డి పేరును తెరపైకి తెచ్చి అనవసర వివాదాలకు తెరలేపుతున్నారని విమర్శించారు.

**అధిష్టానం చర్యలు తీసుకోవాలి..**

కోమటిరెడ్డి వ్యాఖ్యలు కేవలం వ్యక్తిగతమైనవి కావని, అవి బీసీ సమాజం మొత్తాన్ని అవమానించేలా ఉన్నాయని పొలగాని మండిపడ్డారు. "బీసీలకు దక్కిన కొద్దిపాటి గౌరవాన్ని కూడా లాగేసుకోవాలని చూడటం దుర్మార్గం. కోమటిరెడ్డి గారు పదేపదే బీసీ వ్యతిరేక వైఖరిని ప్రదర్శిస్తున్నారు. పార్టీ అధిష్టానం వెంటనే జోక్యం చేసుకుని ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి," అని డిమాండ్ చేశారు.

**రాష్ట్రవ్యాప్త ఉద్యమం తప్పదు!**

బీసీ నాయకత్వాన్ని అణగదొక్కాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని పొలగాని వెంకటేష్ గౌడ్ హెచ్చరించారు. రాజ్యాధికారంలో తమకు దక్కాల్సిన వాటా కోసం పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు.

## గోపులారం గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు





**శంకర్ పల్లి, వెలుతురు మార్చి 18 :**
గోపులారం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం గ్రామంలోని పశువుల ఆరోగ్య రక్షణను దృష్టిలో ఉంచుకొని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవీందర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని, పశువుల ఆరోగ్యం రైతుల ఆర్థిక స్థితికి ఎంతో ముఖ్యమని తెలిపారు. పశువులను వ్యాధుల నుండి కాపాడేందుకు ప్రభుత్వం అందిస్తున్న టీకా కార్యక్రమాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశువైద్యాధికారి డాక్టర్ శ్రావణి మాట్లాడుతూ, గాలికుంటు వ్యాధి పశువులకు తీవ్రమైన నష్టం కలిగించే వ్యాధి అని, సమయానికి టీకాలు వేయడం ద్వారా ఈ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని వివరించారు. గ్రామంలో ఉన్న పశు వులందరికీ టీకాలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, పశువైద్య సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. టీకా కార్యక్రమం వల్ల తమ పశువులు రక్షితంగా ఉండనున్నాయని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

## రాజేంద్రనగర్ జోన్ జోనల్ కమిషనర్ ను కలిసి సమస్యలను విన్నవించిన బిజెపి నేతలు..







**రాజేంద్రనగర్ వెలుతురు మార్చి 18:**
భారతీయ జనతా రాజేంద్రనగర్ నేతలు బుధవారం రోజున జోన్ జోనల్ కమిషనర్ మకరంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి, సమస్యలను విన్నవించారు. బొక్కా బాల్‌రెడ్డి , (బీజేపీ నారాయణపేట జిల్లా ఇన్‌చార్జ్), వైస్ శ్రీధర్ (గోల్కొండ గోషామహల్ జిల్లా ఇన్‌చార్జ్) ఇతర బీజేపీ నాయకులు రాజేంద్రనగర్ ప్రాంత సమస్యలను ఈ సందర్భంగా కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రధానంగా కొత్తగా ఏర్పడిన ఐదరగూడా డివిజన్ పరిధిలో ఉన్న ఉప్పరపల్లి పిల్లర్ నం. 179 నుంచి కోర్టు వరకు, ఉప్పరపల్లి శివాలయం నుంచి పిల్లర్ నం. 143 వరకు, అక్కడి నుంచి సంగ్యం బ్రిడ్జ్ వరకు రోడ్లన్నీ గుంతలమయం అయ్యాయి. చిన్న వర్షం పడితేనే రోడ్లు చెరువుల్లా మారుతున్నాయనీ, అదేవిధంగా వీధి దీపాలు పనిచేయకపోవడం, డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉండటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్యాచ్‌వర్క్ లేదా కొత్త రోడ్ల నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలని కోరారు. ప్రజాపాలన పేరుతో ప్రభుత్వం ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని , డివిజన్ నుంచి ఎక్కువగా పన్నులు వసూలు అవుతున్నప్పటికీ, అభివృద్ధి మాత్రం జరగడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో విట్టల్ , బాబురావు , వెంకటేష్ , బీజేపీ అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి , రంగారెడ్డి జిల్లా బీజేపీ యువమోర్చా వైస్ ప్రెసిడెంట్ గారు, వెంకట్రెడ్డి , రాకేష్ గౌడ్ , పవన్ కుమార్ , యాదగిరి బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభిమానులతో కళకళలాడిన దేవేందర్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు





**మార్చి 18 వెలుతురు:**
తెలుగు ప్రజల ముద్దుబిడ్డగా పేరుపొందిన మాజీ రాజ్యసభ సభ్యులు, సీనియర్ నాయకులు తూళ్ల దేవేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు బుధవారం తుక్కుగూడలోని వారి నివాసంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ తరఫున జిల్లా పరిషత్ చైర్మన్‌గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన దేవేందర్ గౌడ్, అనంతరం రాష్ట్ర రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగి బీసీ, రెవెన్యూ, సినిమాటోగ్రఫీ, హోంశాఖ మంత్రిగా సేవలు అందించారు. తన పదవీకాలంలో పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేసి, అభివృద్ధి ఫలాలను గ్రామీణ ప్రాంతాలకు చేర్చడంలో కీలక పాత్ర పోషించారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, అందరినీ ఆప్యాయంగా పలకరించే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. జన్మదినం సందర్భంగా పలువురు నేతలు ఆయనను శాలువాతో సత్కరించి, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం దేవేందర్ గౌడ్ తనయుడు, బీజేపీ తెలంగాణ ప్రధాన కార్యదర్శి శ్రీ తూళ్ల వీరేందర్ గౌడ్‌ను కూడా ఘనంగా సన్మానించారు. అలాగే వీరేందర్ గౌడ్ వ్యక్తిగత కార్యదర్శి శశికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగు దేశం పార్టీ మల్కాజిగిరిమేడ్చల్ జిల్లా కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్, రాష్ట్ర మాజీ కార్యదర్శి నీరుకొండ సతీష్ బాబు, మాజీ కౌన్సిలర్ గడ్డమిది రాములు యాదవ్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ జనరల్ సెక్రటరీ శివానంద్, సీనియర్ నాయకులు గొట్టిపాటి వెంకటేశ్వరరావు, డా. ఏ.ఎస్. రావు నగర్ డివిజన్ బిజేఆర్ కాలనీ అధ్యక్షుడు ఎస్.ఏ. రహీమ్, ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు టిక్కా ప్రకాష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగి, నాయకులు మరియు కార్యకర్తల మధ్య ఐక్యతను ప్రతిబింబించాయి.

## శంకర్ పల్లి లో ఘనంగా రంజాన్ కిట్ల పంపిణీ

**- మైనార్టీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య**







**శంకర్ పల్లి, వెలుతురు మార్చి 18 :**
చేవెళ్ల నియోజకవర్గంలోని శంకర్పల్లి మున్సిపాలిటీ కేంద్రంలో మైనార్టీ సోదరుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎస్ఎం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్య అతిథిగా పాల్గొని రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ మైనార్టీ సోదర సోదరీమణులకు, పెద్దలకు హృదయపూర్వక అభివందనాలు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రంజాన్ మాసం సహనం, దానం, ప్రేమ, సౌహార్దానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ పవిత్ర సమయంలో పరస్పర అవగాహన పెంపొందించుకొని సమాజంలో ఐక్యతను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం కోసం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. చేవెళ్ల నియోజకవర్గంలో మైనార్టీ సోదరుల కోసం విద్య, ఉపాధి, ఆరోగ్యం తదితర రంగాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రతి సహాయం అందించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రంజాన్ మాసం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు నింపాలని అల్లాహ్‌ను ప్రార్థిస్తూ అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో పారిశుధ్య సంక్షోభం తీవ్రం"



**శంకర్ పల్లి వెలుతురు మార్చి 18:**
మున్సిపాలిటీలో పారిశుధ్య పరిస్థితి రోజురోజుకూ అధ్వానంగా మారుతోంది. ప్రత్యేకంగా చేవెళ్ల రోడ్, సంగారెడ్డి రోడ్ వంటి ప్రధాన రహదారులపై చెత్తకుప్పలు పేరుకుపోయి డంపింగ్ యార్డులను తలపిస్తున్నాయి. ఉదయం 11 గంటలు దాటినా రోడ్డు పక్కన చెత్త తొలగించకపోవడం వల్ల కాలనీవాసులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ చెత్తకుప్పల వల్ల దోమలు విపరీతంగా పెరిగి, స్థానిక ప్రజలు జ్వరాలు వంటి వ్యాధులకు గురవుతున్నారు. ఇంటింటి నుంచి చెత్త సేకరణ జరుగుతున్నప్పటికీ, ప్రజలు రోడ్లపైనే చెత్త వేయడం సమస్యను మరింత పెంచుతోంది. ఇంకా ఆందోళనకర విషయం ఏమిటంటే, పారిశుధ్య సిబ్బంది చెత్తను తరలించకుండా దానికే నిప్పు పెడుతున్నారు. దీంతో ప్లాస్టిక్ పదార్థాలు కాలిపోవడంతో వెలువడే విషపూరిత పొగను సమీప దళితకాలనీ వాసులు పీల్చి శ్వాసకోశ సంబంధిత వ్యాధులకు గురవుతున్నారు. మున్సిపల్ పారిశుధ్య విభాగంపై సరైన పర్యవేక్షణ లేకపోవడం సమస్యకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. కమిషనర్ స్థాయిలో పర్యవేక్షణ లేకపోవడంతో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం పారిశుధ్య విభాగంలో ఎవరికి వారే అన్నట్లుగా పరిస్థితి మారింది. ఈ నేపథ్యంలో అధికారులు వెంటనే స్పందించి కనీసం రెండు రోజులకు ఒకసారి పర్యవేక్షణ చేపట్టాలని, రోడ్లపై చెత్త వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

## డొమెస్టిక్ సిలిండర్లతో వ్యాపారం

**శంకర్ పల్లి వెలుతురు మార్చి 18 :**



మున్సిపల్ పరిధిలోని రాజేష్ టిఫిన్స్ అండ్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లో గృహ వినియోగానికి మాత్రమే కేటాయించిన హెచ్‌పి గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. సమాచారం అందుకున్న అధికార యంత్రాంగం వెంటనే దాడులు నిర్వహించి, అక్కడ వినియోగంలో ఉన్న రెండు డొమెస్టిక్ హెచ్‌పి గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకుంది. సంఘటనపై చర్యలు తీసుకున్న పోలీసులు ఆ సిలిండర్లను ఎస్‌హెచ్‌ఓ కార్యాలయంలో భద్రపరిచారు. అనంతరం ఈ విషయాన్ని సివిల్ సప్లైస్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌కు అధికారికంగా నివేదించారు. గృహ వినియోగ గ్యాస్‌ను వాణిజ్య అవసరాలకు ఉపయోగించడం చట్ట విరుద్ధమని అధికారులు స్పష్టం చేశారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా, సంబంధిత హోటల్ యజమానిపై కేసు నమోదు చేసే ప్రక్రియ కొనసాగుతోందని సమాచారం.

## కోనేరు రంగారావు భూకమిటీ సిఫారసులు తక్షణం అమలు చేయాలి

**- డీహెచ్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ డిమాండ్**

**రాజన్న సిరిసిల్ల వెలుతురు మార్చి 18:**




దళితులు మరియు భూమిలేని పేదల భూహక్కుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన కోనేరు రంగారావు భూకమిటీ ఇచ్చిన సిఫారసులను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి (ఐఎూఇా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) రాజన్న సిరిసిల్ల జిల్లా రెండు వ మహా సభల కు గుండ్రపల్లి రవీంద్ర అధ్యక్షతన సమావేశం శ్రామిక భవన్ లో బుధవారం సమావేశం జరిగింది. మహాసభల ప్రారంభ సూచికగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ జెండా ఆవిష్కరించారు. జిల్లా మహాసభలను ప్రారంభిస్తూ డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వేలాది ఎకరాల భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని, అసైన్ భూములు అన్యాయంగా ఇతరుల చేతుల్లోకి వెళ్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భూకమిటీ స్పష్టంగా సూచించినట్లుగా భూముల రక్షణకు కఠిన చర్యలు తీసుకోవడం, భూమిలేని దళిత కుటుంబాలకు సాగు భూమి పంపిణీ చేయడం అత్యవసరం అని పేర్కొన్నారు. అసైన్ భూముల ఆక్రమణలను వెంటనే తొలగించా లి భూమిలేని దళితులకు సాగుభూమి కేటాయించాలి. కోనేరు రంగారావు కమిటీ సిఫారసులను పూర్తిగా అమలు చేయాలిభూ రికార్డులను పారదర్శకంగా నిర్వహించాలి అని ఆయన డిమాండ్ చేశారు. దళితుల జీవనోపాధి, ఆర్థిక స్వావలంబన భూమితోనే సాధ్యమవుతుందని, ఈ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. రాష్ట్ర బడ్జెట్‌లో ప్రతి సంవత్సరం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నప్పటికీ, ఆ నిధులు నిజంగా దళితులు, ఆదివాసుల అభివృద్ధికే ఖర్చవుతున్నాయా లేదా అన్న విషయంపై స్పష్టత లేకపోవడం ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. సబ్ ప్లాన్ చట్టం ప్రకారం దళితులు, ఆదివాసుల జనాభా శాతానికి అనుగుణంగా నిధులు కేటాయించి, ఆ వర్గాల విద్య, ఉపాధి, ఆరోగ్యం, గృహాలు, భూమి పంపిణీ వంటి రంగాల్లో అభివృద్ధి కోసం ఖర్చు చేయాలి. కానీ అనేక శాఖలు ఈ నిధులను ఇతర పథకాల కింద చూపించడం లేదా ఖర్చు చేయకుండా నిల్వ చేయడం జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గత సంవత్సరాల్లో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద కేటాయించిన మొత్తం నిధులు, ఖర్చు చేసిన మొత్తం, మిగిలిన నిధులు మరియు అవి ఏ పథకాలపై ఖర్చు అయ్యాయన్న వివరాలతో కూడిన పూర్తి స్థాయి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని మారుపాక అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. అలాగే సబ్ ప్లాన్ నిధులను ఇతర అవసరాలకు మళ్లింపులు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, దళితులు మరియు ఆదివాసుల అభివృద్ధికి ఈ నిధులు పూర్తిగా వినియోగించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. లేదంటే దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గుంటి వేణు, సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కదరి రాములు, పవిత్ర, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## కూల్‌డ్రింక్స్ మానేద్దాం.. సహజ పానీయాలే తాగుదాం !

**- లింగంపల్లి దయానంద్ జనవిజ్ఞాన వేదిక తెలంగాణ స్టేట్ కల్చరర్ కన్వీనర్**



**వెలుతురు జిల్లా ప్రతినిధి మహబూబాబాద్ మార్చి 18:**
ప్రియమైన ప్రజలారా...పరాబావ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలతో.. ఉగాది పండగ, ఇతర సందర్భాలలో మనం తీసుకునే పచ్చడి, పానకం వంటి సహజ పానీయాలు మన ఆరోగ్యానికి మంచివి. కానీ మనం కూల్‌డ్రింక్స్‌కు అలవాటు పడి అనారోగ్యానికి గురవుతున్నాం. ఈ నేపథ్యంలో పానకం, నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, శర్బత్, రాగి మాల్ట్ వంటి సహజ పానీయాలను తాగమని, కూల్‌డ్రింక్స్‌ను మానేయమని జన విజ్ఞాన వేదిక విజ్ఞప్తి చేస్తున్నది. కూల్‌డ్రింక్స్ గురించి వాస్తవాలు ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం కోట్ల టన్నుల రసాయనాలను కూల్‌డ్రింక్స్ రూపంలో ప్రజలు తాగుతున్నారు. ప్రతి లీటర్ కూల్‌డ్రింక్‌లో 0.0180 మి.గ్రా. క్రిమిసంహారక మందులు ఉన్నాయని మన దేశంలోని "సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (జూజు)" తెలిపింది. అయితే అనుమతించిన పరిమితి 0.0005 మి.గ్రా మాత్రమే. అంటే ఇది దాదాపు 36 రెట్లు ఎక్కువ. ప్రకటనల ప్రభావం కూల్‌డ్రింక్స్ అమ్మకాలను పెంచడానికి కంపెనీలు సినిమా తారలు, క్రికెట్ క్రీడాకారులు మరియు ఇతర ప్రముఖులతో ప్రకటనలు ఇస్తూ అసత్య ప్రచారం చేస్తున్నాయి. దీనికి వ్యతిరేకంగా స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు, పర్యావరణవేత్తలు, మేధావులు కూల్‌డ్రింక్స్‌ను నిషేధించాలని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆందోళనలు చేపట్టారు. దీంతో కేరళ ప్రభుత్వం ఇతర రాష్ట్రాల కంటే ముందుగా చర్యలు తీసుకుంది. శీతల పానీయాల వల్ల ఆర్థిక నష్టం కూల్‌డ్రింక్స్ వ్యాపారం వల్ల దాదాపు 50,000 కోట్ల రూపాయలు విదేశాలకు వెళ్లిపోతున్నాయి. 300 మి.లీ కూల్‌డ్రింక్ తయారీ ఖర్చు కేవలం ₹1 మాత్రమే కాగా, అదే పానీయం ₹20కి అమ్ముతున్నారు. కంపెనీలు భారీ లాభాలు పొందుతున్నాయి. అలాగే హైదరాబాదులో ఒక లీటర్ నీటిని ప్రభుత్వం ₹1కి ఇస్తే, అదే నీటిని బహుళజాతి కంపెనీలు ₹12₹14కి "మినరల్ వాటర్"గా అమ్ముతున్నాయి. ఆరోగ్యపరంగా, సామాజికంగా, ఆర్థికంగా కూల్‌డ్రింక్స్ వల్ల భారీ నష్టం జరుగుతోంది.

కూల్‌డ్రింక్స్ తాగడం వల్ల నష్టాలు

1. పోషక విలువలు ఉండవు
2. అధిక క్యాలరీలు స్థూలకాయం
3. మధుమేహం వచ్చే ప్రమాదం పెరుగుతుంది
4. ఫ్రక్టోజ్ వల్ల అధిక రక్తపోటు
5. ఫాస్ఫారిక్ ఆమ్లం వల్ల ఎముకల బలహీనత
6. పళ్ల ఎనామిల్ పొర దెబ్బతిని పిప్పిపళ్లు ఏర్పడతాయి
7. కిడ్నీలో రాళ్లు ఏర్పడతాయి
8. మెటబాలిక్ సిండ్రోమ్ సంభవిస్తుంది
9. యాసిడ్ వల్ల ఛాతిలో మంట కలుగుతుంది
10. లివర్ సిరోసిస్ వచ్చే అవకాశం ఉంది
11. జీర్ణవ్యవస్థలో సమస్యలు
12. కార్బన్ డైఆక్సైడ్, ఫాస్ఫారిక్ ఆమ్లాలు క్యాన్సర్ ప్రమాదం
13. ఆస్పార్టేమ్ (గూంజూఘుతీఘుఎవ) ॥ గట్ హెల్త్ దెబ్బతింటుంది
14. సోడియం బెంజోయేట్ కణ వ్యవస్థకు నష్టం
15. పురుగుమందుల అవశేషాలు అనేక దుష్ప్రభావాలు
16. భూగర్భ జలాల తగ్గుదల, పర్యావరణ నష్టం

ప్రకృతి సిద్ధ సహజ పానీయాలను తాగుదాం నిమ్మరసం
మంచినీటిలో నిమ్మరసం, చక్కెర/బెల్లం, ఉప్పు కలిపి తాగాలి.
రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

చెరకురసం
చెరకురసం వడగట్టి, నిమ్మరసం, మిరియాల పొడి కలిపి చల్లగా తాగాలి.

మసాలా మజ్జిగ
పెరుగు + నీరు + మిర్చి + అల్లం + కరివేపాకు + ఉప్పు + నిమ్మరసం
పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి.

కొబ్బరి నీళ్లు
శరీరానికి చల్లదనం, జీర్ణానికి మేలు.

గంజి శర్బత్
గంజిలో ఉప్పు, మజ్జిగ కలిపి తాగితే
వడదెబ్బ నివారిస్తుంది.

రాగి అంబలి
రాగి పిండి ఉడికించి, మజ్జిగ/బెల్లం కలిపి తాగాలి
వేసవిలో చల్లదనం ఇస్తుంది.

వేసవి పానకం
బెల్లం + నీరు + మిరియాలు + యాలకులు
శరీరానికి శక్తి, చల్లదనం ఇస్తుంది.

పండ్ల రసాలు
పుచ్చకాయ, నారింజ, బొప్పాయి, దానిమ్మ, అనాస, ద్రాక్ష, సపోటా
కూల్‌డ్రింక్స్ కంటే చాలా ఆరోగ్యకరమైనవి.
సహజ పానీయాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి
కూల్‌డ్రింక్స్ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి
అందుకే:
"సహజ పానీయాలు తాగుదాం ఆరోగ్యాన్ని కాపాడుదాం"

## కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వాన్ని తీసుకోవడం గొప్పతనం

**- :సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.**



**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) మార్చి 18:**
దుండిగల్ మండలం దుండిగల్ గ్రామస్తులు సుమారు 20 మంది భారత కమ్యూనిస్టు పార్టీలో నేడు దుండిగల్ లోని సిపిఐ పార్టీ స్థలం వద్ద సిపిఐ పార్టీలో చేరడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ పాల్గొని వారికి సభ్యత్వం ఇచ్చి స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల్గా గత పది సంవత్సరాలనుండి కార్మికులు సంఘం లో ఉండీ కార్మికుల సమస్యల కోసం సిపిఐ కృషి చెయ్యడం వల్ల, వారికోసం నిత్యం నిస్వార్ధంగా నిజాయితీగా పనిచెయ్యడం వల్ల నేడు వారందరు సిపిఐ లో చేరడం ప్రజలు సిపిఐ వైపు చూస్తున్నారు అనేదానికి నిదర్శనమని అన్నారు. సిపిఐ పార్టీలో చేరడం వల్ల ఎలాంటి డబ్బులు రావని, సంపాదన ఉండదని కానీ ప్రజల కోసం పనిచెయ్యడం ద్వారా సమాజంలో మంచి మనిషిగా గుర్తింపు పొందుతారని అన్నారు. డబ్బులు మద్యం భోజనాలు లాంటి ప్రలోబాలకు సిపిఐ గురి చెయ్యదని తెలిసినప్పటికి పార్టీలో చేరడం గొప్ప విషయమని కావున సిపిఐ కార్యకర్తలుగా నిజాయితీ గా ఉంటుంది ప్రజా సమస్యల కోసం పనిచెయ్యాలని కోరారు. రానున్న రోజుల్లో మరింత విస్తృత పర్చడానికి కృషిచెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావ్, శ్రీనివాస్ లు కూడా అతిథులుగా పాల్గొని చేరినవారికి సభ్యత్వ కార్డులు ఇచ్చి వారికీ స్వాగతం పలకడం జరిగింది. సిపిఐ దుండిగల్ నాయకులు స్వామీ, మల్లేష్, వెంకటేష్, యాదగిరి, అన్సారీ, రాజు, చిత్తరీ, నర్సింహా, శంకర, ఆంజనేయులు, పోచయ్య, సత్యనారాయణ, దుర్గాప్రసాద్, మహేష్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## కరెంటు నిరంతరం పోకుండా చర్యలు చేపట్టాలని జీడిమెట్ల ఎలక్ట్రికల్ డిఈ శ్రీనివాసులు నీ కోరిన సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ s r నాయక్ నగర్ మాజీ ప్రెసిడెంట్ ఆలూరు వెంకట శేషాచారి.



**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి )మార్చి 18:**
బుధవారం కుత్బుల్లాపూర్ మున్సిపల్ చౌరస్తా లో ఎలక్ట్రికల్ ఐజు కార్యాలయం లో శ్రీనివాసులు కి ఎస్సార్ నగర్ లో నిరంతరం కరెంట్ సరఫరా పోతున్న సందర్భంగా వారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇదే విషయాన్ని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అసెంబ్లీ బిఆర్ఎస్ పార్టీ విప్ కెపి వివేకానంద కి తెలియజేయగా ఎమ్మెల్యే ఏవ తో మాట్లాడి సమస్య పరిష్కారం చేయాలని అదేచించారు. మంగళవారం గాలివానకు కూడా కరెంటు పోయి ఎప్పుడు కరెంట్ వస్తుందో తెలియని పరిస్థితిలో ఉంది. కావున సిబ్బందిని అప్రమత్తం చేయాలని రాబోయేది ఎండాకాలం కాబట్టి ముందస్తు చర్యలు చేపట్టాలని మెయింటినెన్స్ కొరవబడిన సందర్భంలో పూర్తి మెయింటినెన్స్ చేయాలని (ఎస్సార్ నాయక్ నగర్ అపురూప కాలనీ జనప్రియ అపార్ట్మెంట్స్ మోడీ అపార్ట్మెంట్స్) డి ఈ ని ం తీ నాయక్ నగర్ మాజీ ప్రెసిడెంట్ ఆలూరి వెంకట శేషాచారి ,సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ శ్రీనివాస్ కి ఫిర్యాదు చేశారు. ఐవ స్పందిస్తూ వెంటనే వారి సిబ్బందితో మాట్లాడి కంప్లైంట్ రాకుండా చూసుకోవాలని వెంటనే మెయింటెనెన్స్ చేపట్టాలని త్వరలో డిఈ కూడా విజిట్ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జి. సింహాచలం, కిషోర్ కృష్ణ , సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరూ సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి.



**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) మార్చి 18:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 126 - జగద్గిరిగుట్ట డివిజన్ కు చెందిన నలుగురు ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు డివిజన్ కు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, అధ్యక్ష, నాయకుల చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిధి అని, అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన చికిత్సకోసం ఎదురుచూస్తున్న ప్రతీ ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారుల వివరాలు. రూ.50,000/ - ఎనుముల ఆదిలక్ష్మి, రూ.75,000/ - యెన్నం భారతమ్మ , రూ. 2.00 లక్షలు - బోనం రామ సుబ్బారావు రూ.75.000/ - కమ్మరి గౌతమి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, నాయకులు మెట్ల శ్రీను, సయ్యద్ సాజీద్, ముంతాజ్ అలీ, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

## దావత్-ఏ-ఇఫ్తార్ వేడుకలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్.



**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) మార్చి 18:**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని రంగారెడ్డి నగర్ డివిజన్లలో గల గాంధీనగర్ మజీద్ వద్ద ఉన్నటువంటి (స్కైటన్ ఫంక్షన్ హాల్) లో మహమ్మద్ షాకీర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ వేడుకల్లో భాగంగా బుధవారం మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఇఫ్తార్ అనేది కేవలం ఉపవాస విరమణ మాత్రమే కాదనీ, మతసామరస్యం, ఐక్యత సోదర భావానికి చిహ్నం అని, సమాజంలో అందరూ కలిసిమెలిసి ఉండాలని కోరారు, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమానికి మరియు అభివృద్ధికి కట్టుబడి ఉందని మైనార్టీ వర్గాలకు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా నియోజకవర్గ మైనార్టీ సోదరులందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతర మైనారిటీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థన చేసి ఉపవాస దీక్ష విరమణ లో పాల్గొన్నారు. ఈ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన మహమ్మద్ షాకీర్ ను శ్రీశైలం గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మరియు ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి వెంకటరెడ్డి బీసీల వ్యతిరేకి

- కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చెయ్యాలి
- తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్



హైదరాబాద్ వెలుతురు మార్చి 18:
కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాష్ట్ర మంత్రి ఆయన తనస్థాయి ని దిగజార్చుకొనెల వ్యవరిస్తున్నారు నిన్న ఆయన మాట్లాడిన మాటలు నిదర్శనం అన్నారు ,ఉట్టికి ఎగరలేని అమ్మ స్వర్గానికి ఎగిరి నట్టు, ఉంది ఆయన వరస, సొంత నియోజకవర్గం లో గెలక్వ అడ్డంబడ్డోడు జగ్గారెడ్డి రాష్ట్రంలో వంద సీట్లు ఎట్లా గెలిపిస్తడో కోవర్టు రెడ్డి వివరణ ఇవ్వాలి, కాంగ్రెస్ అధిష్టానం రాహుల్ గాంధీ గారు బీసీలనాయకత్వాని బలపరుస్తుంటే కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాత్రం తన సొంత కులంను బలపరుస్తూ అధిష్టాన నిర్ణయంకు వ్యతిరేకంగా పనిచేస్తారు, రాహుల్ గాంధీ గారు మరియు కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణ రాష్ట్ర లో సమర్థవంతంగా పనిచేసే నాయకుడు పుట్టుకతో గాంధేయవాది, నిఖార్సయిన కాంగ్రెస్ వాదీ ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నల్లేరు పై నడక లాగా విజయ పరంపర కొనసాగుతుంటే, ఆయన నాయకత్వం ను ఢిల్లీలో నాయకులనుంచి గ్రామ స్థాయిలో ఉండే కార్యకర్తలు సైతం మొత్తం ఆయనను వెయ్యినోళ్ళతో పొగుడుతుంటే,ఆయన పీసీసీ అధ్యక్షుడు అయిన తరువాత మూడు ఎన్నికలను దిగ్విజయంగా విజయ పరంపర సాగిస్తుంటే తట్టుకోలేని కోమటిరెడ్డి వెంకటరెడ్డి పీసీసీ అధ్యక్షుడు జగ్గారెడ్డి అయితే వందసీట్లు వస్తాయి అనటం చాలా విడ్డురంగా ఉంది ముందు కోమటిరెడ్డి వెంకటరెడ్డి వచ్చే ఎన్నికల్లో నల్లగొండ లో గెలిస్తే చాలు అని ఆయన జోస్యం చెప్పారు మొదటి నుంచి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి బీసీలు దళితుల పట్ల చిన్న చూపు వారి ఎదుగుదలను చూసి వర్వలేని తనం ఎక్కువగా ఉంది, నాడు మునుగోడు ఎన్నికల్లో తమ్ముడు రాజా గోపాల్ రెడ్డికోసం,భువగిరి కాంగ్రెస్ ఎంపీ గా ఉండి బీజేపీకి కోవర్టు పనిచేసిన కోమటిరెడ్డి రెడ్డి నేడు కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు పదవి గురించి మాట్లాడే అరహత లేదు, కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం కోసం బీసీలకు పెద్దపీట వేస్తుంది కాబట్టి రెడ్ల ఆటలు ఇక చెల్లవు అని కోమటిరెడ్డి వెంకటరెడ్డి యొక్క ఓర్వలేనితనం అర్థం అవుతుంది అని కోమటి రెడ్డిని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## హుగ్గెల్లీ గ్రామంలో రూ.10 లక్షల సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



జహీరాబాద్ వెలుతురు మార్చి 18:
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని హుగ్గెల్లీ గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి మరో ముందడుగు పడింది. గ్రామపంచాయతీ పరిధిలో రూ. 10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సర్పంచ్ పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డి, గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని తెలిపారు. గ్రామ ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించడంలో సీసీ రోడ్ల నిర్మాణం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో మట్టి రోడ్ల కారణంగా ఎదురయ్యే ఇబ్బందులు తగ్గి, ప్రజలకు ప్రయాణం సులభతరం అవుతుందని చెప్పారు. గ్రామ అభివృద్ధి దిశగా చేపడుతున్న ఈ పనులు గ్రామ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హామీ నిలబెట్టుకున్న 25వ వార్డు కౌన్సిలర్ జాకీర్

- బాగారెడ్డి నగర్‌లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం...
- సొంత ఖర్చులతో బోర్ వేయించి మోటార్ ఏర్పాటు....
- బస్తీవాసుల నుంచి ఘన సన్మానం...



జహీరాబాద్ వెలుతురు మార్చి 18:
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని 25వ వార్డు బాగారెడ్డి నగర్ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యకు స్థానిక కౌన్సిలర్ మొహమ్మద్ జాకీర్ శాశ్వత పరిష్కారం చూపించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, తన సొంత ఖర్చులతో బోర్ డ్రిల్లింగ్



పనులు చేపట్టించారు. అనంతరం మున్సిపాలిటీ ద్వారా మోటార్ అమర్చించి బుధవారం రోజున టెంకాయకొట్టి నీటి సౌకర్యాన్ని ప్రారంభించారు. ఈ నీటి సౌకర్యం ప్రారంభంతో కాలనీ ప్రజలు చాలా కాలంగా ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులు తొలగిపోయాయని ఆనందం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ జాకీర్ సేవలను కొనియాడుతూ బస్తీవాసులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కౌన్సిలర్ మొహమ్మద్ జాకీర్, ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి తగ్గట్లుగా పనిచేస్తానని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే తన లక్ష్యమని తెలిపారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వచ్చే ఐదేళ్లలో 25వ వార్డును మున్సిపాలిటీలోనే ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని చెప్పారు. అదేవిధంగా, రాబోయే వేసవికాలంలో నీటి కొరత, విద్యుత్ అంతరాయాలు, మురికి కాల్వల సమస్యలు, సీసీ రోడ్ల నిర్మాణం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సాక్షి దినపత్రిక జర్నలిస్ట్ శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ డివిజన్ రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు గడ్డమీది విజేందర్ రెడ్డి, మల్లన్న, గోపాల్, పాండు, జోయబ్, మొహమ్మద్ నయిమోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మహీంద్రా ట్రాక్టర్స్ లో కనివిని ఎరగని రీతిలో చారిత్రాత్మక వేతనం ఒప్పందం చేస్తాం

- మెరుగైన సౌకర్యాలు హక్కుల సాధనకు సిఐటియు కట్టుబడి ఉంది...
- 20నా జరిగే ఎన్నికల్లో సీఐటీయూ ను గెలిపించండి...
- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు...



జహీరాబాద్ వెలుతురు మార్చి 18:
కార్మికులను కొంతమంది కొన్ని యూనియన్ల నాయకులు మాయమాటలు చెప్పి మోసం చేస్తున్నారని కార్మికుల హక్కులకు కట్టుబడకుండా కార్మికుల సమస్యలపై ఏనాడు మాట్లాడని నాయకులు మహీంద్రా ట్రాక్టర్ ప్లాంట్ కార్మికులను మోసం చేయడానికి బయలుదేరారని వాళ్లే బిఆర్టియు నాయకులు అని వారిని 20న జరిగే కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలనీ, సీఐటీయూ ను గెలిపించాలని, సిఐటియు ఆధ్వర్యంలో చారిత్రాత్మకమైన కనివిని ఎరుగని రీతిలో వేతన ఒప్పందం చేయడం జరుగుతుందని మెరుగైన సౌకర్యాలు ఉద్యోగ భద్రత హక్కుల సాధనకు సిఐటియు కట్టుబడి ఉంటుందని ఈ హామీలను తప్పకుండా సిఐటియు అమలు చేస్తుందని సిఐటియును గెలిపించాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కారాములు అన్నారు. బుధవారం మహీంద్రా ట్రాక్టర్స్ ఎన్నికల సీఐటీయూ గేట్ మీటింగ్ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన చుక్క రాములు మాట్లాడుతూ సిఐటియు నిరంతరం కార్మికుల కోసం ఉంటుందని, సిఐటియు కార్మికుల పక్షాన నిలబడడమే కాకుండా మెరుగైన చారిత్రాత్మక ఒప్పందాలు చేసిన ఘనత సిఐటియుకే దక్కుతుందని మహేంద్ర ట్రాక్టర్ ప్లాంట్ లో కూడా 20న జరిగే ఎన్నికల్లో సిఐటియును గెలిపించడం ద్వారా కనివిని ఎరుగని రీతిలో వేతన ఒప్పందం చేయడం జరుగుతుందని కార్మికులు గమనించి గెలిపించాలని కోరారు. కార్మిక వర్గాన్ని మోసం చేయడానికి కల్లిబల్లి మాటలతో బిఆర్టియు మోసం చేయాలని చూస్తుందని బిఆర్టియును ఓడించాలని పిలుపునిచ్చారు, సిఐటియు చేసిన అగ్రిమెంట్ సిఐటియుని బీట్ చేస్తుంది తప్ప ఇంకెవరూ చేయలేరని ఇదే మహీంద్రా ట్రాక్టర్ ప్లాంటో సిఐటియు చేసిన అగ్రిమెంట్ ఈరోజుకు శిరోధారియంగా ఉందని మహేంద్ర చరిత్రలో ఎక్కడలేని విధంగా అగ్రిమెంట్లు, సౌకర్యాలు కల్పించిన ఘనత, చేసిన చరిత్ర కూడా సిఐటియుదే అని, కార్మికులు ఆ రకంగా ఆలోచించాలని పిలుపునిచ్చారు. గేట్ మీటింగ్ అనంతరం కార్మికులు పెద్ద ఎత్తున సంతోషం వ్యక్తం చేస్తూ సిఐటియు ను గెలిపించుకుంటామని కేరింతలతో, హర్షద్వానాలతో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు బీరం మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి, మాణిక్యం సిఐటియు, సీఐటీయూ జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్, వివిధ యూనియన్ల నాయకులు సిహెచ్. నరేష్ రాజిరెడ్డి నరసయ్య సందీప్ రెడ్డి రాజు నారాయణ మహేశ్వర్ గణేష్ వంశీ తదితరులు పాల్గొన్నారు.








# సమాఖ్య స్ఫూర్తి వర్సెస్ రాజకీయ స్వార్థం



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. ప్రతి ఐదేళ్లకూ ఒకసారి జరిగే ఎన్నికల జాతర, కోట్లాది మంది ఓటర్ల క్యూలైన్లు చూస్తుంటే అవును, మన దేశంలో ప్రజాస్వామ్యం ఇంకా బతికే ఉంది అనిపిస్తుంది. కానీ, ఆ ఓటు వేసిన వేలి ముద్ర ఆరకముందే, గెలిచిన నేతల తీరు చూస్తే సగటు పౌరుడికి ఒకే సందేహం వస్తుంది ఈ ప్రజాస్వామ్యం అసలు ఎవరి కోసం? మన కోసమా లేక వారి గద్దె కోసమా?భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆనాడు కేంద్ర రాష్ట్రాల మధ్య అధికారాల విభజనను ఎంత స్పష్టంగా రాశారో అందరికీ తెలిసిందే. ఏడవ షెడ్యూల్ ప్రకారం కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితా అంటూ స్పష్టమైన సరిహద్దులు గీశారు. అది ఒక అందమైన సమాఖ్య (ఖీవఎవతీఝశ్రీ) వ్యవస్థకు పునాది. కానీ నేడు ఆ పునాదులు రాజకీయ స్వార్థాల కింద నలిగిపోతున్నాయి.

కేంద్రంలో ఒక పార్టీ, రాష్ట్రంలో మరో ప్రత్యర్థి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆ రాష్ట్రం ఒక యుద్ధ ప్రాతిపదికన మారుతోంది. ఇది పరిపాలనాపరమైన పోటీ కాదు, పక్కాగా రాజకీయ ఆధిపత్య పోరు. ఈ ఈగో ల మధ్య నలిగిపోయేది మాత్రం సామాన్య ప్రజానీకమే. రహదారులు గుంతలమయంగా మారుతున్నా, ఆసుపత్రుల్లో ఆక్సిజన్ అందక రోగులు విలవిలలాడుతున్నా, నిరుద్యోగులు డిగ్రీ పట్టాలు పట్టుకుని కూలీ పనులకు వెళ్తున్నా నేతలు మాత్రం ఒకరిపై ఒకరు విమర్శల బాణాలు విసురుకోవడంలోనే బిజీగా ఉంటున్నారు. కేంద్రం మాకు నిధులు ఇవ్వడం లేదు ఇది దాదాపు ప్రతి విపక్ష రాష్ట్ర ముఖ్యమంత్రి వినిపించే పల్లవి. మరోవైపు మేము పంపిన నిధులను రాష్ట్రాలు పక్కదారి పట్టిస్తున్నాయి అనేది కేంద్రం ఇచ్చే సమాధానం. నిజానికి, పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని రాష్ట్రాలకు వాటాగా ఇవ్వడం అనేది రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ. ఆర్థిక సంఘం (ఖీఱఅఆఅవ జశీఎఎఱంంఱశీఅ) దీనిపై స్పష్టమైన సిఫార్సులు చేస్తుంది. కానీ ఆచరణలోకి వచ్చేసరికి, అది రాజకీయ అనుకూలత పై ఆధారపడుతోంది. తెలుగు రాష్ట్రాల విషయానికే వద్దాం. విభజన హామీలు, ప్రత్యేక హోదా, పోలవరం నిధులు, వెనుకబడిన జిల్లాల ప్యాకేజీ ఇవన్నీ ఏళ్ల తరబడి కాగితాలకే పరిమితమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రాజధాని విషయం నుంచి తెలంగాణ ప్రాజెక్టుల వరకు అన్నీ కేంద్ర రాష్ట్ర రాజకీయ చదరంగంలో పావులుగా మారాయి. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రాన్ని విలన్‌గా చూపిస్తాయి, కేంద్రం రాష్ట్రాల నిర్వహణ లోపాలను ఎత్తిచూపుతుంది. మధ్యలో ప్రజలు మాత్రం మా అభివృద్ధి ఎక్కడ? అని దిక్కులు చూడాల్సి వస్తోంది.ఎన్నికల ముందు రాజకీయ పార్టీలు కురిపించే వాగ్దానాల వర్షం చూస్తే, ఇక దేశంలో పేదరికం అన్నదే ఉండదు అనిపిస్తుంది. మేము వస్తే నిధుల వెల్లువ పారిస్తాం, ప్రతి ఇంటికీ ఉద్యోగం ఇస్తాం అని ఊదరగొడతారు. తీరా గద్దెనెక్కిన తర్వాత కథ మారుతుంది. గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసింది అని ఒకరు, కేంద్రం సహకరించడం లేదు అని మరొకరు సాకులు వెతుకుతారు.ఈ పరిస్థితి కేవలం ఒక్క రాష్ట్రానికో, ప్రాంతానికో పరిమితం కాలేదు. ఉత్తరాది నుంచి దక్షిణాది వరకు, పశ్చిమ బెంగాల్ నుంచి రాజస్థాన్ వరకు ఇదే స్టాండర్డ్ మోడల్ . శాసనసభలలో ప్రజా సమస్యలపై అర్థవంతమైన చర్చలు జరగడం అరుదైపోయింది. వ్యక్తిగత దూషణలు, పాత స్కాముల తవ్వకాలు, మైకులు విరగ్గొట్టడం.. ఇవే నేటి రాజకీయ సంస్కృతికి చిహ్నాలుగా మారుతున్నాయి. ప్రజాస్వామ్య దేవాలయాలుగా పిలవబడే సభలు నేడు రాజకీయ రణక్షేత్రాలుగా రూపాంతరం చెందడం విచారకరం. జై జవాన్ జై కిసాన్ అనే నినాదం కేవలం ఫొటోలకే పరిమితమైంది. దేశానికి వెన్నెముక అని చెప్పుకునే రైతు, నేడు అప్పుల ఊబిలో కూరుకుపోయి కన్నీరు మున్నీరవుతున్నాడు. కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర (మీఞా) గురించి గంభీరంగా మాట్లాడుతుంది, రాష్ట్రాలు రుణమాఫీ అని ఊరిస్తాయి. కానీ ప్రకృతి వైపరీత్యం వచ్చి పంట తుడిచిపెట్టుకుపోయినప్పుడు, ఆ రైతుకు అందే సాయం ఎంత?2020-21లో జరిగిన సాగు చట్టాల ఉద్యమం కేంద్ర-రాష్ట్రాల మధ్య ఉన్న అగాధాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది. కొన్ని రాష్ట్రాలు ఆ చట్టాలను వ్యతిరేకిస్తే, కేంద్రం మొండిగా ముందుకు వెళ్ళింది. చివరకు వెనక్కి తగ్గినా, ఆ ప్రక్రియలో



రైతులు పడ్డ ఇబ్బందులు, ప్రాణనష్టం ఎవరికి బాధ్యత? రైతు సమస్యను పరిష్కరించడం కంటే, దాన్ని ఓటు బ్యాంకుగా మార్చుకోవడమే నేటి నాయకుల ప్రధాన అజెండా. భారతదేశం యంగ్ ఇండియా . కానీ ఈ యువశక్తి నేడు నిరుద్యోగంతో నిరసన బాట పడుతోంది. ఏటా లక్షలాది మంది ఇంజనీర్లు, గ్రాడ్యుయేట్లు బయటకు వస్తున్నారు. కేంద్రం మేక్ ఇన్ ఇండియా అంటుంది, రాష్ట్రాలు ఇన్వెస్టర్ సమ్మిట్లు నిర్వహిస్తాయి. భారీ ఒప్పందాల ఫొటోలు పేపర్లలో కనిపిస్తాయి కానీ, క్షేత్రస్థాయిలో ఆ యువకుడికి ఉద్యోగం మాత్రం రావడం లేదు.ఉద్యోగాల గణాంకాలపై కూడా రాజకీయాలే. ఒకరు పకోడీలు అమ్ముకోవడం కూడా ఉపాధి అంటారు, మరొకరు ప్రభుత్వ ఉద్యోగాలే అసలైనవని వాదిస్తారు. ఈ అంకెల గొడవలో నిజంగా ఉద్యోగం లేక, పెళ్లిళ్లు కాక, ఇంట్లో వాళ్ళని పోషించలేక కుమిలిపోతున్న యువత ఆవేదన ఎవరికి అర్థం అవుతుంది? నిరుద్యోగం అనేది ఒక జాతీయ సంక్షోభం (చీఱఅశీఱఝశ్రీ జతీఱంఱం), కానీ దాన్ని కూడా క్రెడిట్ వార్ గా మార్చడం రాజకీయ నేతలకే చెల్లింది.రాజ్యాంగం ప్రకారం విద్య, వైద్యం అనేవి పౌరుడి ప్రాథమిక హక్కులు. కానీ నేడు ఇవి కేవలం భాగ్యం ఉన్నవారికే అందుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేవు, టీచర్లు లేరు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు లేవు, స్ట్రెచర్లు లేవు. కేంద్రం ఆయుష్మాన్ భారత అని ఒక పథకం తెస్తే, రాష్ట్రాలు తమ సొంత పేర్లతో మరో పథకం తెస్తాయి. ఈ రెండింటి మధ్య సమన్వయం లేక పేదవాడు ఏ కార్డు వాడాలో తెలియక ప్రైవేట్ ఆసుపత్రుల పాలై, ఆస్తి అమ్ముకుంటున్నాడు. జాతీయ విద్యా విధానం (చీజూ) అమలులో కూడా రాజకీయ రంగు పులుముకుంది. ఒక రాష్ట్రం వద్దంటుంది, కేంద్రం రుద్దాలని చూస్తుంది. విధానపరమైన లోపాలను సరిదిద్దడం కంటే, సిద్ధాంతపరమైన గొడవలే ఇక్కడ ప్రాధాన్యం పొందుతున్నాయి. ఫలితంగా పేద విద్యార్థి నాణ్యమైన విద్యకు దూరమవుతున్నాడు.ఒకప్పుడు గవర్నర్ పదవి అంటే ఎంతో గౌరవం. కానీ నేడు రాష్ట్ర ప్రభుత్వాలకు, గవర్నర్లకు మధ్య నడుస్తున్న కోల్డ్ వార్ రాజ్యాంగ సంక్షోభానికి దారితీస్తోంది. కేంద్రం పంపిన ప్రతినిధిగా గవర్నర్ వ్యవహరిస్తున్నారా లేక రాష్ట్ర ప్రభుత్వానికి అడ్డుతగిలే స్పీడ్ బ్రేకర్ గా మారుతున్నారా అనే చర్చ న్యాయనిపుణుల్లో సాగుతోంది. బిల్లులను ఆపడం, ప్రోటోకాల్ వివాదాలు,ఇవన్నీ ప్రజాస్వామ్య వ్యవస్థను అప్రతిష్టపాలు చేస్తున్నాయి.

రాజ్యాంగబద్ధమైన పదవులు రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం అత్యంత ప్రమాదకరమైన ధోరణి.ఇన్ని సమస్యల మధ్య పరిష్కారం లేదా? అంటే ఖచ్చితంగా ఉంది. అది నేతల దగ్గర లేదు, ప్రజల దగ్గర ఉంది.మనం ఎన్నుకున్న ప్రతినిధిని నా సమస్య ఏమైంది? అని అడిగే ధైర్యం ప్రజలకు రావాలి. కులం చూసో, డబ్బులు తీసుకునో ఓటు వేసినంత కాలం నేతలు మనల్ని గొర్రెల్లాగే చూస్తారు. కేవలం పాలనా నైపుణ్యం, జవాబుదారీతనం ఆధారంగానే ఓటు వేయాలి టీవీ చర్చలు రాజకీయ తిట్ల పురాణాల కోసం కాకుండా, ప్రజా సమస్యలను నిలదీసే వేదికలుగా మారాలి పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం కావాలి. గ్రామాల్లోనే సమస్యలు పరిష్కారమైతే, కేంద్రం రాష్ట్రం వైపు చూడాల్సిన అవసరం తగ్గుతుంది.కేంద్రం చేయలేదు, రాష్ట్రం విఫలమైంది అనే సాకులు ఇక వినడానికి ప్రజలు సిద్ధంగా లేరు. దేశం అంటే మట్టి కాదు, దేశం అంటే మనుషులు. ఆ మనుషుల ప్రాథమిక అవసరాలు తీరనప్పుడు ఏ వ్యవస్థ ఉన్నా అది వృథానే. రోడ్లు బాగుపడటం మాత్రమే అభివృద్ధి కాదు, ప్రతి సామాన్యుడికి ఆత్మగౌరవంతో కూడిన బతుకు దొరకడమే అసలైన ప్రజాస్వామ్యం. రాజకీయ నేతలు తమ పంతాలు వీడి, పరస్పర సహకారంతో పని చేయాలి. లేదంటే, నిశ్శబ్దంగా గమనిస్తున్న ఈ దేశ పౌరుడు, తను ఇచ్చిన అధికారాన్ని అంతే నిశ్శబ్దంగా వెనక్కి తీసుకుంటాడు. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో చివరి తీర్పు ఎప్పుడూ ప్రజలదే! ఈ మార్పు మన నుంచే మొదలవ్వాలి. అప్పుడే భారతదేశం నా మాతృభూమి అని గర్వంగా చెప్పుకోగలం, మన ప్రజాస్వామ్యం వెయ్యేళ్లు వర్ధిల్లుతుంది.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) మార్చి 18

కామారెడ్డి జిల్లా బిక్నూరు మండలం జంగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని బుధవారం జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, ప్రశాంత వాతావరణం, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. పరీక్షలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాసేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా కేంద్రంలో తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు , పరీక్షలకు హాజరైన విద్యార్థుల హాజరు శాతం, తదితర వాటి పై ఆరా తీశారు. ఈ తనిఖీలో విద్యాశాఖ అధికారి రాజు, సంబంధిత విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జహీరాబాద్ రోడ్ల దుస్థితిపై అసెంబ్లీలో ఎమ్మెల్యే మాణిక్ రావు గళం

**- వాహనదారుల ఇబ్బందులు తీవ్రం...**

**- వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్...**

**జహీరాబాద్ వెలుతురు మార్చి 18:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని రహదారుల దుస్థితిపై ఎమ్మెల్యే కొణింటి మాణిక్ రావు అసెంబ్లీలో గళమెత్తారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడిన ఆయన, నియోజకవర్గంలోని ప్రధాన రహదారులతో పాటు గ్రామీణ ప్రాంతాల రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారుల అధ్వాన స్థితి కారణంగా ప్రతిరోజూ ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు.



ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉందని, ప్రజలు తమ దైనందిన అవసరాల కోసం కూడా ప్రయాణించడానికి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు, రైతులు, కార్మికులు రోడ్ల సమస్యతో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇదే సమయంలో ఝరాసంగం మండలంలో రోడ్డు విస్తరణ పనుల విషయాన్ని ప్రస్తావిస్తూ, సెంట్రల్ రోడ్డు ఫండ్ నుంచి రూ.5 కోట్లు మంజూరైనప్పటికీ పనులు ఇంకా ప్రారంభం కాలేదని లేదా ఆలస్యమవుతున్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. రహదారి విస్తరణలో భాగంగా విద్యుత్ స్థంబాల మార్పిడి కోసం రూ.88 లక్షలు మంజూరు చేయాలని ఇప్పటికే సంబంధిత రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రికి విన్నవించినట్లు తెలిపారు. ఈ సమస్యపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, దెబ్బతిన్న రహదారుల మరమ్మత్తులు చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయించి, రహదారుల పునర్నిర్మాణానికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కోరారు. ప్రజలకు సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం అయింది




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) మార్చి 18**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం అయిందని బీజేపీ నాయకులు ఆరోపించారు.దభారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల పై ఉద్యమం చేస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అన్నారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని, రైతు వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, స్కాలర్ షిప్ లు, ఫీజు రియాంబర్స్ మెంట్ సకాలంలో మంజూరు చేయటం లేదని, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేయాలని, అర్హులైన వృద్ధులు, వికలాంగుకి, వితంతువులకు పింఛన్లు చెల్లించాలని, ఇల్లు లేని వారికి ఇళ్లు ఇవ్వాలని, రైతు భరోసా సకాలంలో క్రమం తప్పకుండా చెల్లించాలని, బీజేపీ ఆధ్వర్యంలో గత సోమవారం అన్ని మండల కార్యాలయాలలో ధర్నా నిర్వహించి, వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, 20 వ తేదీన జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహిస్తామని, 23 రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ నాయకులు అసెంబ్లీ ముట్టడి చేస్తామని అన్నారు. రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ ఉద్యమం ఆగదని అన్నారు


## అనుకున్న సమయానికి పోలవరం పూర్తి

- **గత పాలకుల తీరుతో ప్రాజెక్టులో జాప్యం**
- **నిర్వాసితులతో సిఎం చంద్రబాబు సమావేశం**
- **నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కు అందచేత**

**అమరావతి,మార్చి18 వెలుతురు:**
పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అనుకున సమయానికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత ప్రభుత్వం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. సకాలంలో పూర్తి చేసి గోదావరి జలాలను అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఈ సందర్భంగా ముంపు గ్రామాల నిర్వాసితులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం సమావేశం నిర్వహించారు. పునరావాస పరిహార ప్యాకేజీ మూడో విడతలో భాగంగా నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కును సీఎం అందించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి జీవనాడి అని, నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. గత పాలకులు నిర్వాసితులను పట్టించుకోకుండా, వరదల్లో ప్రజలు మునిగిపోతున్నా నిర్లక్ష్యంగా వదిలేశారని సీఎం విమర్శించారు. ప్రాజెక్టు కోసం తమ ఇళ్లు, భూములను



త్యాగం చేశారని సీఎం తెలిపారు. ఉగాది పండుగ సందర్భంగా రూ.226.6 కోట్లను నిర్వాసితుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు ప్రకటించారు. గతంలో సంక్రాంతి సందర్భంగా మొదటి విడతగా రూ.800 కోట్లు, దీపావళి సమయంలో



రెండో విడతగా రూ.916 కోట్లు చెల్లించినట్లు గుర్తుచేశారు. 21 నెలల్లో 26,149 మంది నిర్వాసితులకు మొత్తం రూ.1,943.53 కోట్లు చెల్లించామని వివరించారు. మూడోసారి గోదావరి పుష్కరాల నిర్వహణకు ముందే ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ పూర్తికి మరో రూ.5 వేల కోట్లు అవసరమని, ఒక వంతెన కూడా నిర్మిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. నిర్వాసితుల త్యాగానికి ప్రతిఫలం పోలవరం ప్రాజెక్ట్ అని సీఎం పేర్కొన్నారు. నిర్వాసితులకు పారదర్శకంగా చెల్లింపులు జరుపుతున్నామని చెప్పారు. దళారులను నమ్మవద్దని సూచించారు. ప్రాజెక్ట్ ప్రారంభానికంటే ముందే నిర్వాసితులందరికీ న్యాయం చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. పోలవరం నిర్వాసితుల పట్ల కూటమి ప్రభుత్వానికి కమిట్‌మెంట్ ఉందని.. నిర్వాసిత యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ కూడా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ప్రాజెక్ట్ రెండు దశలుగా నిర్మాణం జరుగుతోందన్నారు సీఎం. తొలి దశలో 38,068 మంది నిర్వాసితులు ఉన్నారని తెలిపారు. ప్రతి నిర్వాసితుడికి ఇంటి నిర్మాణానికి రూ.3.5 లక్షలు ఇస్తున్నామని, ఇంటి జాగా కోసం రూ.2 లక్షలకు పెంచినట్లు వివరించారు. కేంద్ర ప్రాజెక్ట్ అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనులు చేపడుతోందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డయాఫ్రం వాల్ దెబ్బతిన్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో రూ.440 కోట్ల వ్యయంతో కట్టిన డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని.. ఇప్పుడు మళ్లీ రూ.వెయ్యి కోట్లతో నిర్మాణం చేపట్టామన్నారు. 6 -7 ఏళ్ల పాటు ప్రాజెక్ట్ ఆలస్యమై పోయిందని.. ప్రాజెక్టు ఏమైనా పర్వాలేదనే అహంకార ధోరణితో గత పాలకులు వ్యవహరించారని మండిపడ్డారు. వారం రోజుల్లో డయాఫ్రం వాల్ పూర్తవుతుందని, ప్రాజెక్ట్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.ఈ సమావేశానికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ సాయి ప్రసాద్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.


HAPPY
UGADI
మామిడి పువ్వుకి మాట వచ్చింది,
కోయిల గొంతుకు కూత వచ్చింది,
వేప కొమ్మకు పూత వచ్చింది, పసిడి బెల్లం
తోడు వచ్చింది, గుమ్మానికి పచ్చని తోరణం వచ్చింది.
మీకు మీ కుటుంబ సభ్యులకు
పరాభవ నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు
సురిగి నర్సింహ్మా గౌడ్
మునుగోడు మండల
కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు
విజయ గ్రాఫిక్స్, 9573325740

## బలోపేతమవుతున్న భారత విద్యుత్తు రంగం

# వెలుగుల బాటలో నవయుగంలోకి ప్రవేశం



శ్రీ మనోహర్ లాల్

*"తమసోమా జ్యోతిర్గమయ" అనే ప్రార్థన మనల్ని చీకటి నుంచి వెలుగులోకి నడిపిస్తుంది. ఇది ఆధ్యాత్మిక ఆకాంక్షనే కాకుండా, ఆధునిక భారతదేశపు కథను కూడా తెలియజేస్తుంది. గడచిన దశాబ్దంలో ఈ సూక్తిని మేం వాస్తవ రూపంలోకి తీసుకువచ్చాం. ఒకప్పుడు దీర్ఘకాలిక కొరతే నిర్వచనంగా ఉన్న విద్యుత్తు వ్యవస్థను ఇప్పుడు ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న, అత్యంత వైవిధ్యభరితమైన, సంస్కరణలతో ముందుకు నడుస్తున్న మార్కెట్లలో ఒకటిగా తీర్చిదిద్దాం. అంతర్జాతీయ తయారీ కేంద్రంగా, త్వరితగతిన అభివృద్ధి చెందుతున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా, శుద్ధ ఇంధన రంగంలో బాధ్యతాయుతంగా వ్యవహరించే శక్తిగా భారత్ నిలదొక్కుకుంటోంది. ఈ తరుణంలో మన దేశ పోటీతత్వానికి పటిష్టమైన పునాదిగా విద్యుత్తు రంగం మారింది.*

గత దశాబ్దంలో, గణనీయమైన ఉత్పత్తిని, ప్రసార సామర్థ్యాన్ని మనం సాధించాం. దీనివల్ల దేశంలో విద్యుత్తు కొరత 2013-14 ఆర్థిక సంవత్సరంలో 4.2 శాతం నుంచి 2025-26 ఆర్థిక సంవత్సరం నాటికి 0.03%కి తగ్గింది. కేవలం 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే (జనవరి 2026 వరకు), అన్ని వనరుల నుంచి రికార్డు స్థాయిలో 52.53 గిగావాట్ల మేర ఉత్పత్తి పెరిగింది. ఇది ఒక ఏడాదిలో సాధించిన అత్యధిక ఉత్పత్తి సామర్థ్యం. 2024-25లో నమోదైన 34.05 గిగావాట్ల రికార్డును ఇది అధిగమించింది.

మొత్తం విద్యుదుత్పత్తి 2014 ఆర్థిక సంవత్సరంలో 1,020.2 బిలియన్ యూనిట్ల (బీయూ) నుంచి 2025 ఆర్థిక సంవత్సరం నాటికి 1,830 బీయూకు పెరిగింది. తలసరి వినియోగం 2014లో 957 కిలోవాట్ల నుంచి 2025 నాటికి 1,460 కిలోవాట్లకు పెరిగింది. ఇది ఆర్థిక వృద్ధిని, మెరుగైన విద్యుత్తు సేవలను ప్రతిబింబిస్తుంది. ప్రతి ఇంటికీ, వ్యవసాయ క్షేత్రానికి, పరిశ్రమకు విశ్వసనీయమైన రీతిలో విద్యుత్తు సరఫరా జరుగుతోంది. ఇప్పుడు అధిక విద్యుత్తు ఉత్పత్తిదారుగా, వినియోగదారుగా ప్రపంచంలో మూడో స్థానంలో భారత్ నిలిచింది.

ఒత్తిడి లేకుండా గరిష్ఠ లోడును సమర్థంగా నిర్వహించగలడమే విద్యుత్ వ్యవస్థకు అసలైన పరీక్ష. మనకు 520 గిగావాట్ల కంటే ఎక్కువ విద్యుత్తును ఉత్పత్తి చేయగలిగే సామర్థ్యం ఉంది. 2024 వేసవిలో గరిష్ఠ డిమాండ్ రికార్డు స్థాయిలో 250 గిగావాట్లకు చేరుకోగా, 2025-26 ఆర్థిక సంవత్సరంలో అది 242.49 గిగావాట్లుగా నమోదైంది. గతంలో ఇలా ఆకస్మికంగా విద్యుత్తు డిమాండులో పెరుగుదల ఎదురైతే గ్రిడ్‌పై ఒత్తిడి ఏర్పడేది. కానీ మా లోడ్ డిస్పాచ్ కేంద్రాలు దాదాపు సున్నా విద్యుత్తు నష్టంతో సరఫరాను విజయవంతంగా నిర్వహించాయి. ప్రపంచంలోనే అతి పెద్దదైన సింక్రోనస్ గ్రిడ్ వల్లనే ఈ స్థిరత్వం సాధ్యమైంది. దాదాపు 120 గిగావాట్ల అంతర-ప్రాంతీయ సరఫరా సామర్థ్యం ఉన్న ఈ గ్రిడ్ "ఒకే దేశం- ఒకే గ్రిడ్ - ఒకే ఫ్రీక్వెన్సీ"గా దేశాన్ని ఏకీకృతం చేస్తోంది.


మనం ఎంత విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నామనేది మాత్రమే కాకుండా, దానిని ఏ విధంగా ఉత్పత్తి చేస్తున్నామనేది కూడా అంతే ముఖ్యం. శిలాజేతర ఇంధన సామర్థ్యం వాటా వేగంగా పెరగడం వల్ల 50% సంచిత శిలాజేతర విద్యుత్ సామర్థ్యాన్ని సాధించాలనే ఎన్‌డీసీ లక్ష్యాన్ని నిర్దేశిత గడువు కంటే అయిదేళ్లు ముందుగానే సాధించగలిగాం. ఇది శుద్ధ ఇంధన పరివర్తన, వాతావరణ లక్ష్యాల పట్ల మన నిబద్ధతను స్పష్టం చేస్తోంది.

2014 నుంచి, సుస్థిర విధానంలో మార్పులను ముందుకు నడిపిస్తూనే, యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన పథకాలు విద్యుత్తు రంగాన్ని పునర్నిర్మించాయి. దేశంలోని ప్రతి గ్రామానికి దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతి యోజన విద్యుత్తును అందించగా, సౌభాగ్య పథకం లక్షలాది కుటుంబాలకు విద్యుత్తు సౌకర్యాన్ని కల్పించింది. ఇవి అందరికీ అందుబాటులోకి విద్యుత్తు అనే కలను సాకారం చేశాయి.

ఐఎస్‌టీఎస్ సబ్‌స్టేషన్ల నుంచి సౌర, సౌరేతర విద్యుత్తును వేర్వేరు సమయాల్లో ప్రసారం చేయడం ద్వారా 2025 సెప్టెంబరులో మరో పరివర్తనాత్మక సంస్కరణ ప్రారంభమైంది. సూర్యరశ్మి ఉన్న సమయాల్లో సౌర ప్రాజెక్టుల నుంచి, మిగిలిన సమయాల్లో స్టోరేజి నుంచి, పవన-విద్యుత్తు ప్రాజెక్టుల నుంచి విద్యుత్తు సరఫరా చేస్తారు. ఇది గతంలో వినియోగించని విద్యుత్తు ప్రసార సామర్థ్యాన్ని పెద్ద ఎత్తున అందుబాటులోకి తీసుకువస్తుంది. అదనంగా విద్యుత్తు లైన్లు వేయాల్సిన అవసరం లేకుండా.. పునరుత్పాదక, నిల్వ ప్రాజెక్టుల సామర్థ్యాన్ని పెంచుతుంది. విద్యుత్తు ప్రసార వ్యయాన్ని తగ్గించి, వినియోగాన్ని పెంచుతుంది. మన ఆధునికీకరణ ప్రస్థానంలో మరో కీలకమైన అంశం డిజిటల్ సాధికారత. సుమారుగా రూ.3.03 లక్షల కోట్ల నిధులతో పునర్వ్యవస్థీకరించిన పంపిణీ రంగ పథకం (ఆర్డీడీఎస్) ద్వారా దేశవ్యాప్తంగా స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నాం. వీటితో విద్యుత్తు సంస్థలు, వినియోగదారుల మధ్య అనుసంధాన వ్యవస్థను మారుస్తున్నాం. ఈ పథకం ఇప్పటికే సత్ఫలితాలను సాధిస్తోంది. ఏటీ అండ్ సీ నష్టాలు 2021లో 21.91 శాతం నుంచి 2025లో 15.04 శాతానికి తగ్గాయి. అలాగే సరఫరా సమయంలో జరిగే నష్టం యూనిట్‌కు 69 పైసల నుంచి 6 పైసలకు గణనీయంగా తగ్గింది.

మన డిజిటల్ ఆర్థిక వ్యవస్థ విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రస్తుత అవసరాలతో పాటు భవిష్యత్తు డిమాండు నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేసుకోవడం అవసరం. డేటా సెంటర్ సామర్థ్యం 1.4 గిగావాట్ల నుంచి 2030 నాటికి 9 గిగావాట్లకు పెరుగుతుందని అంచనా. ఈ కేంద్రాలే దేశంలో 3 శాతం విద్యుత్తును వినియోగించుకొనే అవకాశం ఉంది.

ఏఐ, ఆర్ అండ్ డీ, ఇతర సాంకేతిక ఆధారిత రంగాల నుంచి భారీ ఎత్తున వచ్చే ఈ నిరంతర విద్యుత్తు డిమాండును తీర్చడమే మా తదుపరి లక్ష్యం. పునరుత్పాదక విద్యుత్తు వ్యవస్థలు విస్తరిస్తున్న కొద్దీ,



విద్యుత్తు నిల్వ చేయడం కీలకంగా మారనుంది. దీని కోసం పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులను, బ్యాటరీ నిల్వ వ్యవస్థలను భారత్ అభివృద్ధి చేస్తోంది. ఇవి దేశంలో అభివృద్ధి చెందుతున్న డిజిటల్ మౌలిక వసతులకు శుద్ధ ఇంధనంతో తయారైన విద్యుత్తు శక్తిని అందిస్తాయి. శుద్ధ ఇంధనాల్లో అంతర్జాతీయ కేంద్రంగా భారత్ స్థానాన్ని జాతీయ హరిత హైడ్రోజన్ మిషన్ బలోపేతం చేస్తుంది. ఇది గ్రిడ్ స్థిరత్వానికి, అధిక పునరుత్పాదక వినియోగానికి మద్దతును అందిస్తుంది.

తక్కువ కర్బన ఉద్గారాలను విడుదల చేసే, విశ్వసనీయమైన విద్యుత్ మిశ్రమంలో కీలకమైన అణుశక్తి విషయంలోనూ మేం నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటున్నాం. 2047 నాటికి 100 గిగావాట్ల అణు విద్యుత్ సామర్థ్యాన్ని సాధించాలన్నదే మా లక్ష్యం. మన సాంకేతిక సార్వభౌమత్వాన్ని శాంతి చట్టం – 2025 బలోపేతం చేస్తుంది. అదేవిధంగా ప్రైవేట్ రంగ భాగస్వామ్యం కోసం చట్టపరమైన, విధానపరమైన విధానాన్ని రూపొందిస్తుంది. ఈ లక్ష్యాన్ని త్వరితగతిన సాధించేందుకు మనకు కావాల్సింది సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక వనరులు, సరఫరా వ్యవస్థల్లో అంతర్జాతీయ భాగస్వామ్యాలు.

వికసిత్ భారత్‌కు శక్తినిచ్చేలా, గ్లోబల్ సౌత్ వ్యాప్తంగా విద్యుదీకరణను పెంపొందించేలా స్థిరమైన, భవిష్యత్తు అవసరాలకు తగిన విద్యుత్తు వ్యవస్థను సిద్ధం చేయడానికి మన లక్ష్యం నుంచి సమన్వయ చర్యల వైపు మన దిశను మార్చుకోవాలి. ప్రభుత్వాలు, పారిశ్రామిక దిగ్గజాలు, ఆవిష్కర్తలు, ప్రపంచ భాగస్వాములంతా కలసి శుద్ధమైన, విశ్వసనీయమైన, డిజిటల్‌గా ఏకీకృతమైన, ప్రపంచవ్యాప్తంగా అనుసంధానమైన ఒక నూతన విద్యుత్తు విధానాన్ని తయారు చేయడానికి ఇదే సరైన సమయం.

సీమాంతర విద్యుత్తు సహకారాన్ని ప్రోత్సహించడంలో భారత్ ముందంజలో ఉండాలి. అత్యాధునిక విద్యుత్ ప్రసార వ్యవస్థలు, డిజిటల్ గ్రిడ్ ఇంటిలిజెన్స్, ఓఎస్-వోడబ్ల్యూఓజీ-అనుసంధాన మార్కెట్ వ్యవస్థల్లో ధైర్యంగా పెట్టుబడులు పెట్టాలి. డిజిటల్ ఆర్థిక వ్యవస్థ కోసం పునరుత్పాదక వనరులు, జలవిద్యుత్తు ఆవిష్కరణలు, గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్లాంట్లు, శుద్ధ ఇంధన విస్తరణను వేగవంతం చేయాలి. దీనిని ప్రసార సంస్థల ఆపరేటర్లు, పంపిణీ సంస్థల ఆపరేటర్ల మధ్య బలమైన సమన్వయంతో, 2047 నాటికి ఏకీకృత విద్యుత్తు రంగ ప్రణాళికతో మరింత బలోపేతం చేయాలి. ఇది నిలకడగా, చౌక ధరలకే విద్యుత్తును అందించడంలో ప్రపంచానికి ఆదర్శంగా భారత దేశాన్ని తీర్చిదిద్దుతుంది. ఈ నేపథ్యంలోనే న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న భారత్ ఎలక్ట్రిసిటీ శిఖరాగ్ర సదస్సు 2026కు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. సుస్థిరమైన, సురక్షితమైన, సాంకేతిక ఆధారిత విద్యుత్తు వ్యవస్థ దిశగా తన ప్రయాణాన్ని ఈ దేశం వేగవంతం చేస్తున్న తరుణంలో ఈ కార్యక్రమం జరుగుతోంది.

"వృద్ధిని శక్తిమంతం చేయడం, సుస్థిరతకు సాధికారత కల్పించడం, అంతర్జాతీయంగా అనుసంధానమవడం" అనే ఇతివృత్తంతో జరుగుతున్న ఈ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ దేశాలను ఒక్క చోట చేరుస్తుంది. అంతర్జాతీయ ఇంధన పరివర్తనలో భారత దేశ నాయకత్వాన్ని ప్రదర్శిస్తుంది. ఆధునిక మౌలికవసతులను కల్పించడంలో, పునరుత్పాదక సామర్థ్యాన్ని విస్తరించడంలో, గ్రిడ్ విశ్వసనీయతను బలోపేతం చేయడంలో భారత దేశ నిబద్ధతను తెలియజేస్తుంది. సహకారానికి, విధానపరమైన చర్చలకు, పెట్టుబడుల సమీకరణకు జాతీయ, అంతర్జాతీయ వేదికగా ఈ సదస్సు పనిచేస్తుంది.

2032 నాటికి విద్యుదుత్పత్తిలో 345 బిలియన్ డాలర్లకు పైగా, ప్రసారం-పంపిణీలో 68 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడుల సామర్థ్యం పెరుగుతుందని అంచనా వేస్తున్నాము. వీటిలో విద్యుత్ నిల్వ సామర్థ్యాల రంగంలో 35 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు వచ్చేందుకు అవకాశం ఉంది. దేశంలో విద్యుదుత్పత్తి సామర్థ్యం 520 గిగావాట్లను అధిగమించడంతో పాటు గ్రిడ్ ఉద్గారాల తీవ్రత కూడా తగ్గుతున్న నేపథ్యంలో వాస్తవ విద్యుత్ డిమాండ్‌పై ఈ అంచనాలు ఆధారపడి ఉంటాయి.

వికసిత భారత్ లక్ష్యానికి శక్తినివ్వడానికి, అభివృద్ధి చెందుతున్న దేశాల ఉమ్మడి సంక్షేమ సాధన మార్గాన్ని ప్రకాశవంతం చేయడానికి మనమందరం ఏకమవుదాం.

*(రచయిత శ్రీ మనోహర్ లాల్*
*కేంద్ర విద్యుత్తు శాఖ మంత్రి)*






Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com